



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 69 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 02 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




### పుష్కరాలకు ముందే

# పోలవరం ప్రాజెక్టు పూర్తి

- విజన్ తోనే అభివృద్ధి - కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ
- కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
- 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు
- చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం
- ఉంగుటూరులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఏలూరు జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ




వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించాం..

ఈ నెల 14వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతుంది. ఇప్పటి వరకూ పింఛన్ల కోసం రూ. 50,763 కోట్లు ఖర్చు చేశాం. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం మిగతా 2లో

### తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై

## సీఎం చంద్రబాబు ఆరా

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి మిగతా 2లో

### బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటు వెనుక

## మాజీ ప్రధాని హసీనా..



విశ్వం వాయిస్ న్యూస్ : బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కు మరణ శిక్ష వేసిన విషయం తెలిసిందే. కాగా 16 ఏళ్ల క్రితం బంగ్లాదేశ్‌లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక హసీనా ఉన్నట్లు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్న కమిషన్ తాజాగా ఆరోపించింది. నాడు హసీనానే స్వయంగా తిరుగుబాటుకు ఆదేశించారని విచారణలో తేలినట్లు పేర్కొంది. 2009లో జరిగిన ఈ తిరుగుబాటు సమయంలో బంగ్లా ఆర్మీని బలహీనపర్చేందుకు భారత్ యత్నించిందని కమిషన్ ఆరోపించింది. దీనిపై ఆంగ్లపత్రిక ఏఎఫ్‌పీ వెలువరించిన కథనాన్ని కమిషన్ ప్రస్తావించింది. హసీనా మిగతా 2లో

### తితిదే పరిధిలోని ఆలయాల్లోనూ

## తిరుమల తరహాలో అన్నప్రసాదాలు పంపిణీ : తితిదే ఈవో



తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని ఆలయాల్లోనూ తిరుమల తరహాలో భక్తులకు అన్న ప్రసాదాలు అందించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈవో సమీక్షించారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్న ప్రసాదాలు తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్న ప్రసాదాల పంపిణీ సవ్యంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయాల్లో ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న మిగతా 2లో

### ఆరోగ్యకర సమాజంతోనే

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలు సాధ్యం

నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల పీహెచ్సీలలో ఏఆర్టీ మందులు

42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్




విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతంకు మిగతా 2లో

### దిత్వా తుఫాను ఎఫెక్ట్...

## ఏపీలో మూడురోజులపాటు వర్షాలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో నైరుతి బంగాళాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మీదుగా కదులుతోందన్నారు. దిత్వా తుపాను చెన్నైకి 50 కి.మీ, పుదుచ్చేరికి 130 కి.మీ, నెల్లూరుకి 200 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీనివల్ల రాబోయే మూడ్రోజులు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

### ఇంటి వద్దకే పెన్షన్ పథకం

## దేశంలోనే ఆదర్శప్రాయమైనది

కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లు

తిరుపతి కేంద్రంగా అధ్యాత్మక పర్యాటకం, పరిశ్రమలతో రాయలసీమ జోన్ అభివృద్ధి

రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్



తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రెవెన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల జీవకోన 48, 49 వార్డులలో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ,స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మౌర్య,ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. వికలాంగులకు రూ.6,000, డయాలసిస్ పేషెంట్లకు రూ.10,000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి విస్తృతమైన పెన్షన్ పథకం లేదని, ఇది కూటమి ప్రభుత్వ మిగతా 2లో

## పర్యాటకులకు గుడ్ న్యూస్..

### విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుమారు రూ.7 కోట్ల నిధులతో విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్మాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. "ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశాం. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి మిగతా 2లో

## ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం

గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు -దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం

ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం..

ప్రతిభకు పెద్దపీట వేస్తూ త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తాం..

ముంబయిలో జరుగుతున్న 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్‌లో డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్




కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

**తెలుగు సినిమా – గ్లోబల్ బ్రాండ్ : మంత్రి కందుల దుర్గేష్**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్‌లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథా కథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా మిగతా 2లో

### ప్రైవేటు ఆలయాలపై

## ప్రత్యేక దృష్టి పెట్టండి..

పండుగల సీజన్ వస్తోంది...రద్దీ ఉంటుంది

ఆలయ నిర్వాహకులు చేసే ఏర్పాట్లపై పర్యవేక్షణ పెట్టండి

అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తుల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు మిగతా 2లో

# పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50 వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533 మందికి రూ.3 కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2 నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అర్హులందరికీ సంక్షేమం వర్తింపు

ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

### అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు

వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. వాటర్ సెక్యూరిటీ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ద్వారా సాగును లాభసాటి చేసేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలి. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందింస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

### 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు

మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అందుకు ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయతే కారణం. దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం మొదటిసారి. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఓసారి జాబ్ మేళాలు నిర్వహిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్ లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

### గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి ఊసే లేదు

గత పాలకులకు దోచుకోవడం, దాచుకోవడమే తెలుసు. అభివృద్ధి అంటే వారికి నచ్చదు. గతంలో నేను ముఖ్యమంత్రిగాచేసిన అభివృద్ధిని తర్వాత వచ్చినవాళ్లు అడ్డుకోలేదు. గత పాలకులు మాత్రం రాష్ట్రాన్ని గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. గంజాయి డాన్ గా మారిన ఓ మహిళ కూడా ఇప్పుడు బయట పడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఘటన ఒక్కటే చాలు. బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే తరహా నేరాలు రాష్ట్రంలో నడిపిస్తున్నారు. గత ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు జరిగాయి. ఆలయాలు, ప్రార్థనా మందిరాలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. జనవరి కల్లా గుంతలు పడిన రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టును తీసుకొచ్చాం. ప్రతి ఒక్కరి హెల్త్ కార్డులను డిజిటలైజ్ చేసే ప్రక్రియ చేపట్టాం. తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా మనదేశం నిలుస్తుంది. అప్పటికి మన స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. అంతకుముందు ప్రజా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలు సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

తగ్గిందన్నారు. ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు. అయినా దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఘణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో 2030 నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 25 సంవత్సరాల క్రితం ఆనాడు హెచ్ఐవి సోకిందంటే ఒక డిప్రెషన్ కు లోనై జీవితం ఇక అయిపోయందనే భావంతో ఉండేవారన్నారు. నేడు ధైర్యంగా నిలబడి ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపి హెచ్ఐవి సోకిన వారిలో ఆత్మస్థైర్యం నింపేవిధంగా అనేక మంది పని చేస్తున్నారు.. అలాంటి వారిలో నెట్ వర్క్ కమ్యునిటీ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ లాంటివారిని ఉదాహరించవచ్చున్నారు. హెచ్ఐవి అంటే ప్రాణాలు పోతాయి అనే భావన ఇవాళ లేదని, ఎందుకంటే తాను గుంటూరులో మొదటిసారి ఏఆర్టీ సెంటర్ 2004 సంవత్సరంలో ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదటగా ఎవరైతే రిజిస్టర్ చేసుకున్నారో వారు ఇంకా జీవించి ఉన్నారన్నారు. ఎయిడ్స్ సోకడం వల్ల ప్రాణాలు పోవట్లేదు కదా అనే నిర్లక్ష్యం పనికిరాదని ఆ నిర్లక్ష్యం ఖరీదు ప్రాణం కాకూడదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా యువత గుర్తించుకోవాలన్నారు. కొంతమంది ఏ తప్పిదం లేకపోయినా రమణ లాంటి చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం అన్నారు. గత ఏడాది కొత్తగా నమోదైన ఎయిడ్స్ కేసుల్లో విచిత్రంగా ఐటీ ఉద్యోగస్థులు ఉండటం ఆందోళకర విషయమని అన్నారు. నేడు ఐటీ ఉద్యోగస్థులలో కూడా కేసులు పెరుగుతున్నాయంటే రెండో వైపు దీని తీవ్రతను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన, ప్రాణం పోతుందని భయపడాల్సిన అవసరం నేడు లేదన్నారు. సేఫ్ సెక్స్ మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లితండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లలకి సేఫ్ సెక్స్ గురించి ఎయిడ్స్ వ్యాప్తి పై ఖచ్చితంగా అవగాహన ఏర్పరచాలన్నారు. పాఠశాలల్లో ఎయిడ్స్ సోకిన విద్యార్థులు ఎవరన్నా ఉంటే వారి పట్ల వివక్ష చూపరాదని అది కూడా అన్ని రోగాల లాగా డయాబెటిస్, హైపర్టెన్షన్ లాంటి ఒక రోగంలా ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. దాదాపు 42 వేల మంది హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇవాళ పెన్షన్లు అందిస్తుందని, త్వరలో మిగిలిన అర్హులైన వారికి కూడా పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్గి ఉన్ననాడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించి వైద్యం పొందితే వారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠా రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని అప్రమత్తం చేయడానికి ప్రతి ఏడాది డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం రోజు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేబీఎన్.చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. పద్మావతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం, నెట్వర్క్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.తొలుత స్నేహ, వాసవ్య మహిళా మండలి, శాంతి కల్చరల్ సొసైటీ కళాజాత లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం

నిలిచిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్గా మార్చాయని తెలిపారు. చేశాయన్నారు.తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

### త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పనురుద్ధరణ

భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక స్టూడియోలు, డబ్బింగ్ మరియు రీ-రికార్డింగ్ సౌకర్యాలు నిర్మించే వెంచర్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని భరోసానిచ్చారు. షూటింగ్‌ల కోసం ప్రభుత్వ, బహిరంగ ప్రాంతాల్లో అనుమతులు వేగంగా, పారదర్శకంగా, అవాంతరాలు లేకుండా లభిస్తాయని వెల్లడించారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు. భారతీయ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న ముఖ్య ప్రయోజనాలను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఏపీలో పర్యాటక, ఆతిథ్య రంగాలకు 'పరిశ్రమ హోదా' కల్పించడం వల్ల అన్ని రకాల రాయితీలకు త్వరితగతిన అర్హత లభిస్తుందని స్పష్టం చేశారు. 2029 నాటికి ?25,000 కోట్లు (%వి%3 బిలియన్లు) ప్రైవేట్ పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఇప్పటికే దాదాపు ?24,000 కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌ను కలిగి ఉందని, మరో ?6,000 కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతులు లభించాయని వివరించారు. వేగంగా పెరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్ ను తీర్చేందుకు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 3500 గదులను 50 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా భూమి కొనుగోలు/లీజుపై 100 శాతం స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్ మరియు అర్హత కలిగిన పర్యాటక ప్రాజెక్టులకు ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయింపును అందిస్తున్నామన్నారు. అంతేగాక ప్రాజెక్ట్ స్థాయిని బట్టి 15 సంవత్సరాల వరకు 100 శాతం స్టేట్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (ఎస్జీఎస్టీ) రీయింబర్స్‌మెంట్‌ను అందిస్తున్నామని, ఇది నిరంతర ఆదాయ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు 25% వరకు మరియు భారీ/మెగా ప్రాజెక్టులకు 10% వరకు ప్రత్యక్ష మూలధన రాయితీలు అందుబాటులో ఉన్నాయని, ఇవి ప్రారంభ పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తాయని వివరించారు. అంతేగాక హాస్పిటాలిటీ యూనిట్లకు పారిశ్రామిక రేట్లకే విద్యుత్ అందించబడుతుందని, విద్యుత్ సుంకం నుండి ఐదేళ్ల మినహాయింపు ఉంటుందని తద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందన్నారు.

AI, VFX, గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం:మంత్రి దుర్గేష్

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే 'స్వర్ణాంధ్ర విజన్' తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. AI, VFX, గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా ('ఆంధ్రా వ్యాలీ') మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. బీచ్‌ల నుండి నదుల వరకు , తీర్థయాత్రల నుండి హిల్ స్టేషన్ల వరకు ఆంధ్రప్రదేశ్ సహజ సౌందర్యం, సాంస్కృతిక వారసత్వాల అద్భుతమైన మిశ్రమాన్ని అందిస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. విశాఖపట్నం, భీమునిపట్నం మరియు కాకినాడ వంటి స్వచ్ఛమైన బీచ్‌ల నుండి గోదావరి మరియు కృష్ణ నదుల సుందరమైన తీరాల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటకులకు స్వర్గధామం అని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారని, "ఆంధ్రా కాశ్మీర్"గా పిలువబడే అరకు లోయ, లంబసింగి వంటి చల్లని హిల్ స్టేషన్లకు ప్రకృతి ప్రేమికులు భారీగా తరలివచ్చి ఆస్వాదిస్తారని తెలిపారు. ఈ క్రమంలో ఏపీలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయ, రాజమండ్రి, గండికోటలను ప్రధాన యాంకర్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన "హబ్-అండ్-పోక్" మోడల్ ద్వారా అడ్వెంచర్, ఎకో, టెంపుల్, ఫిల్మ్ టూరిజం వంటి 21 థీమాటిక్ సర్క్యూట్‌లలో విభిన్నమైన పెట్టుబడి మార్గాలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ తరుణంలో ప్రపంచ పర్యాటక ప్రచారానికి సినిమాలు అత్యంత శక్తివంతమైన సాధనాల్లో ఒకటిగా భావించి సినిమా,సాంస్కృతిక, పర్యాటక రంగాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో పాటు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.ప్రత్యేకించి సినిమాటోగ్రఫీని ఉపయోగించి ఏపీ అందాలను ప్రపంచానికి చూపిస్తామని తెలిపారు.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా

(మొదటిపేజీ తరువాయి)

తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని ద్వారా పరీక్షించగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా...? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు... సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటు వెనుక మాజీ ప్రధాని హసీనా..

(మొదటిపేజీ తరువాయి)

రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత.. 2009లో బంగ్లాలో జరిగిన రెండు రోజుల తిరుగుబాటులో అగ్ర సైనిక అధికారులతో సహా 74 మంది మరణించారు. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన అనంతరం ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఓ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఆ తిరుగుబాటుపై విచారణ చేసిన కమిషన్ తాజాగా తన నివేదికను విడుదల చేసింది. అందులో హసీనాపై ఆరోపణలు చేసింది. అప్పటి ఆవామీ లీగ్ ప్రభుత్వ నేతలు కూడా తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పేర్కొంది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపీ ఫజ్లే నూర్ తపోష్ దీనిని ముందుండి నడిపించినట్లు వెల్లడించింది. ఆ సమయంలో జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది.

### భారత్‌పై ఆరోపణలు

రైఫిల్స్ తిరుగుబాటు సమయంలో హసీనాకు మద్దతుగా నిలిచిన భారత్.. బంగ్లాలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నించినట్లు కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ సమయంలో 921 మంది భారతీయులు ఢాకాకు వచ్చారని.. వారిలో 67మంది ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ తెలియరాలేదని పేర్కొంది. వీటిపై భారత్ ఇంకా స్పందించలేదు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది.

# తిరుమల తరహాలో అన్నప్రసాదాలు పంపిణీ : తితిదే ఈవో

(మొదటిపేజీ తరువాయి)

అన్న ప్రసాదాలపై రోజు వారీ నివేదికను తయారు చేయాలన్నారు. తితిదే ఉద్యోగుల్లో ఇప్పటికీ ఇతర మతాలకు చెందిన వారు ఉంటే వారిని గుర్తించి నివేదిక రూపొందించాలన్నారు. దేశవ్యాప్తంగా తితిదే పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు, ఇతర ఆలయాలకు, ఏయే ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి? ఎంత మంది అర్చకులను నియమించాలి? అనే అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. తితిదే పరిధిలోకి వచ్చిన ప్రతి ఆలయానికి సంబంధించి ప్రామాణిక నిర్వహణ ప్రక్రియ (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చే సమావేశంలో నివేదించాలన్నారు. శ్రీనివాస కల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌ను రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణానికి సంబంధించిన సమాచారం తెలుస్తుందని చెప్పారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీవేంకటేశ్వర ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 25 ఎకరాల్లో ఇప్పటికే ఉన్న ఆలయంతో పాటు, ఇకపై నిర్మించనున్న కల్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఈవో సూచించారు.

# పర్యాటకులకు గుడ్ న్యూస్..

(మొదటిపేజీ తరువాయి)

తీసుకొస్తున్నాం" అని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. జర్మనీ నుంచి దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు.

# ప్రత్యేక దృష్టి పెట్టండి..

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నాయి, కాబట్టి అన్ని ఆలయాల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవేక్షణపైన కూడా దృష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వదినాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు ఆలయ నిర్వాహకులు చేపడుతున్న చర్యల గురించి ముందుగా అధికారులకు తెలియజేయాలని ఆదేశిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భక్తుల రద్దీ నియంత్రణకు ముందుస్తుగా పోలీసుల అనుమతి తీసుకుని, అక్కడ తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. తద్వారా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా నిరోధించాలని అధికారులకు సూచించారు. వైకుంఠ ఏకాదశి, ధనుర్మాసం తదితర పర్వదినాలు, పండుగల వేళల్లో ఆలయాలకు వచ్చే భక్తులు రద్దీ నియంత్రణకు, ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి ఒక నిబంధనావళిని రూపొందించి అన్ని ప్రైవేటు ఆలయాలకు జారీ చేయాలన్నారు. ప్రైవేటు ఆలయాలు తమ పరిధి కాదనే నిర్లక్ష్యం అధికారుల్లో ఉండకూడదన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఆలయ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్తలదే అయినప్పటికీ, రద్దీ సమయాల్లో ఆయా ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో పరిశుభ్రతకు పెద్ద పీఠ వేయాలని విజయానంద్ ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో ఆలయాల్లో పారిశుధ్యలోపం రాకుండా, తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### రబీకి ఎరువుల కొరత ఉండదు

రబీ సీజన్‌కు ఎరువుల కొరత ఉండకుండా అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని విజయానంద్ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. దీనిపై వ్యవసాయశాఖాధికారులు స్పందిస్తూ ఇప్పటికే ఎక్కడా కూడా ఎరువులు కొరత లేకుండా చేశామని, రైతులకు ఎరువులు సమృద్ధిగా లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే రబీ సీజనలో రైతులకు సమృద్ధిగా ఎరువులు లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నామని, రబీ సీజన్‌లో ఎరువుల కొరత అనే సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలంతా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను మరింతగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, సీఈఓ ప్రఖర్ జైన్, ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ గీతాంజలి శర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ జాయింట్ డైరెక్టర్ మాలికా గార్గ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆదర్శప్రాయమైనది

చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.51,000 కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో పంపిణీ చేశామని, తిరుపతి జిల్లాలో ఒక నెలకు 2.62 లక్షల మందికి సుమారు రూ.113 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని, ఇది పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి 2047 "వికసిత భారత్" లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశును కూడా "సువర్ణాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐ సమిట్‌లో ?12 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగ అవకాశాల ప్రకటన ఒక చారిత్రాత్మక ముందడుగని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ం విశాఖపట్నం జోన్, సెంట్రల్ జోన్, రాయలసీమ జోన్‌గా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల నూతన టౌన్షిప్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, టూరిజం హబ్బులు ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం కూడా లభించినట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు హ్యాపీ, హెల్తీ, వెల్తీ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## పులివెందులలో జగన్‌కు షాక్.. ఇందులో నిజం ఎంత?

అదిగో తోక అంటే.. ఇదిగో పులి అన్నట్లుగా మారిపోతున్న రాజకీయాల్ని చూస్తే.. ఇదేం ఖర్మరా బాబు అనుకోకుండా ఉండలేం. ఒక చిన్న రాజకీయ ఘటన.. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి బిగ్ షాక్ అన్నట్లుగా అభివర్ణించటం చూస్తే..తెలుగు రాజకీయాలకు.. మీడియాకు ఏమైంది? అనుకోకుండా ఉండలేం. ఇంతకూ పులివెందులలో ఏం జరిగింది. ఈ పరిణామం జగన్మోహన్ రెడ్డికి నిజంగానే బిగ్ షాక్ అవుతుందా?అందులో నిజం ఎంత? అన్నది చూస్తే.. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి పెట్టని కోటలా ఉండటమే కాదు తిరుగులేని అధిక్యతను కట్టబెట్టే పులివెందుల నియోజకవర్గాన్ని ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన నియోజకవర్గానికి చెందిన 200 మంది మైనార్టీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ ఘటన జగన్ కు బిగ్ షాక్ అంటూ అభివర్ణిస్తున్న వైనం ఆసక్తికరంగా మారింది. అయితే.. ఈ మైనార్టీ కుటుంబాలు వైసీపీని వదిలేసి.. టీడీపీ కండువాలు కప్పుకున్నారు. పులివెందుల నియోజకవర్గం పరిధిలోని వేంపల్లి మండల కేంద్రానికి చెందిన 200మైనార్టీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బీటెక్ రవి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమాలు జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ.. వేంపల్లి డెవలప్ మెంట్ కు కూటమి సర్కారు పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తమ కార్యకర్తల్ని సర్పంచ్ లు.. ఎంపీటీసీ.. జెడ్పీటీసీలుగా చేసే వరకు తాము విశ్రమించనని పేర్కొన్న ఆయన.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో పార్టీ విజయమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు. అధికారం చేతిలో లేనప్పుడు ఈ తరహా



చేరికలు మామూలే. భవిష్యత్తులో చంద్రబాబు విపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీకి చెందిన ఏ ఒక్కరు బయటకు వెళ్లకుండా ఉంటే అది అసలైన గెలుపు. అంతే తప్పించి.. కొందరిని టార్గెట్ చేసుకొని.. వారిని పార్టీలో చేర్పించటమే ముఖ్యమన్నట్లుగా అధికార పక్ష నేతలు వ్యవహరిస్తే.. ఇలాంటి సీన్లు మామూలే. దీనికే జగన్ కు భారీ షాక్ అంటూ పేర్కొనే వ్యాఖ్యల్లో పస ఉండదన్న విషయాన్ని గుర్తించటం చాలా అవసరం.

## పవన్‌ని విమర్శిస్తానా... నాకు బుద్ధి లేదా..?



ఈ మాటలు అన్నది వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు. ఆయన అన్న వేదిక కూడా విశేషమైనదే. తాజాగా హనుమాన్ జంక్షన్ వద్ద కాపుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు చెందిన కాపు నాయకులు అంతా హాజరయ్యారు. ఇక అంబటి రాంబాబు తనదైన శైలిలో స్పీచ్ ఇచ్చారు. ఆయన స్పీచ్ లో చిరంజీవిని పొగిడారు, రంగాను గుర్తు చేసుకున్నారు, ఇంకా చాలా మంది గురించి చెప్పారు, కానీ పవన్ కళ్యాణ్ ప్రస్తావన అయితే ఎక్కడా చేయలేదు. దాంతో అదే హాట్ టాపిక్ అయింది.

**ఆలా చేయొద్దంటూ :**

ఇక అంబటి ఉత్సాహంగా దూకుడుగా తన ప్రసంగం చేస్తూండగా వేదిక దగ్గరకు వచ్చిన కొందరు మా పవన్ కళ్యాణ్ గురించి విమర్శించకండి అంటూ అంబటికి సూచించారు. దాంతో కాస్తా ఆగ్రహించిన అంబటి రాంబాబు, నేను ఏమైనా తెలివి తక్కువ వాడినా నాకు బుర్ర లేదా బుద్ధి లేదా అంటూ చిర్రుబుర్రులాడారు. మీ ముందుకు వచ్చి పవన్ ని విమర్శిస్తానా అంటూ ఫైర్ అయ్యారు. నేను రాజకీయ విమర్శలు చేసుకోవాలీ అంటే ఇంతకు మించిన పెద్ద వేదికలు ఉన్నాయని అంబటి చెప్పడం విశేషం. అంతే కాదు నాకు ఎక్కడ ఏమి మాట్లాడాలో బాగా తెలిసిన వ్యక్తిని, పిచ్చి పనులు చేసే కాదు అసలైన సిసలైన కాపుని అని అంబటి గట్టిగా చెప్పారు.

**నమ్మకం లేదంటూ :** ఇక కాపులు రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన శక్తిగా ఎదిగారు కానీ రాజ్యాధికారం సాధించలేకపోయారు అని అంబటి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1989 నుంచి కాపులే పార్టీలను అధికారంలోకి తెస్తున్నారు అని ఆయన అన్నారు. ఆనాడు కాంగ్రెస్ వచ్చినా వారిదే ఘనత అన్నారు. 2024లో చంద్రబాబు గెలవడానికి కారణం కూడా కాపులే అని ఆయన చెబుతూ 2019లో వైసీపీ గెలుపు వెనక కాపులే ఉన్నారని అందుకే అత్యధిక శాతం కాపు ఎమ్మెల్యేలు గెలిచారు అన్నారు. ఇక బాబుకు కాపులు మద్దతు ఇవ్వడం వెనక అనేక కారణాలు ఉన్నాయని నర్మగర్భ వ్యాఖ్యలు ఆయన చేయడం విశేషం. అదే సమయంలో కాపులకు రాజ్యాధికారం తమ కాలంలో చూస్తామన్న నమ్మకం లేదని ఎవరైనా అది చేస్తే చూసి సంతోషించేవాడినే తాను అన్నారు.

**టాలెంట్ ముఖ్యమంటూ :** చిరంజీవి సినిమాల్లో ఎదిగారు అంటే టాలెంట్ ఉండడం వల్లనే అని అన్నారు. అలాగే అంతటి సత్తా ఉన్న వారు కాపులలో పుడితే రేపటి రోజున అధికారం కూడా కాపులకు దక్కవచ్చేమో అని అంబటి అన్నారు. ఇక ప్రస్తుతం జనసేన వైపు కాపులు ర్యాలీ అయి ఉన్నారు. మరి సమీప భవిష్యత్తులో పవన్ సీఎం అవుతారని అంబటి అనుకోవడం లేదా అన్న చర్చ కూడా ఉంది. అయితే పదిహేనేళ్ళ పాటు కూటమి అధికారంలో ఉండాలని పవన్ కోరుకోవడం వల్లనే ఆయన ఈ అభిప్రాయానికి వచ్చారా అన్నది మరో మాటగా ఉంది. ఏది ఏమైనా కాపులలో రాజ్యాధికారం లేదన్న అసంతృప్తి ఉంది అన్న దానిని అంబటి రాంబాబు హైలెట్ చేయగలిగారు. ఒక విధంగా దూకుడుగా మాట్లాడిన రాంబాబు తాను కమిట్ మెంట్ ఉన్న నాయకుడిని అని అందుకే ఒకే పార్టీని నమ్ముకున్నాను అని చెప్పారు. మొత్తం మీద వైసీపీ ముద్ర నుండి కాస్తా బయటపడీ పడకుండా అంబటి కాపుల సభలో తన స్పీచ్ ని ఇచ్చారు. అయితే జనసేన యువత మాత్రం అంబటి స్పీచ్ ఇస్తూంటే మా పవన్ గురించి మాట్లాడొద్దు విమర్శలు చేయవద్దు అంటూ చెప్పడమే హైలెట్ పాయింట్ గా ఉంది.

## ఎమ్మెల్యేగానే రెండు బర్త్ డేలు... ఆ ముచ్చట ఉందా..?

తెలుగుదేశం పార్టీకి చెందిన భీమునిపట్నం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. సన్నిహితులు ఆత్మీయుల మధ్యన ఆయన జన్మ దిన వేడుకలు గతంలో కంటే ఈసారి అట్టహాసంగా చేశారు. సన్నిహితులు బంధుమిత్రులు అంతా కలసి గత కొన్ని రోజులుగా గంటా పుట్టిన రోజులను ఘనంగా చేయాలని నిర్ణయించుకుని భారీ ఏర్పాట్లు చేశారు.

**ఇదీ విశేషం. :**

ఈసారి గంటా పుట్టిన రోజులకు ఒక విశేషం ఉంది. ఆయన రాజకీయ జీవితం పాతికేళ్ళు పూర్తి అయిన సందర్భం ఇది. 1999లో అనకాపల్లి నుంచి ఎంపీగా తొలిసారి పోటీ చేసి గెలిచిన గంటా వెనక్కి తిరిగి చూసుకోలేదు 2004లో చోడవరం నుంచి ఎమ్మెల్యేగా 2009లో ప్రజారాజ్యం నుంచి అనకాపల్లి ఎమ్మెల్యేగా 2014లో టీడీపీ నుంచి భీమిలీ ఎమ్మెల్యేగా గెలిచారు ఈ మధ్యలోనే మంత్రిగా కూడా ఉన్నారు. 2019 నుంచి ఆయన రాజకీయం సాధారణంగా గడుస్తోంది. అప్పట్లో ప్రతిపక్షంలో గంటా ఉన్నారు ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా మంత్రి పదవి అయితే ఆయనకు దక్కలేదు. ఒక విధంగా ఆయన అభిమానులకు అనుచరులకు అది ఒక విధమైన ఆవేదనగానే ఉంది అని అంటారు.

**కలెక్టర్ కావాలని :** ఇదిలా ఉంటే తన పుట్టిన రోజు సందర్భంగా గంటా శ్రీనివాసరావు ఇప్పటిదాకా తన జీవితంలో ఎవరితోనూ పంచుకోని వాటిని మీడియా ముఖంగా పంచుకున్నారు. తాను బీకాం బీఎల్ చేశాను



అని ఆయన చెప్పారు. ఐఏఎస్ కి ప్రిపేర్ అయి సివిల్ సర్వీసులో చేరాలన్నది తన ఉద్దేశ్యం అని చెప్పారు. అయితే విధి ఇలా ప్రజా జీవితంలోకి తీసుకుని వచ్చిందని ఆయన చెప్పారు. కలెక్టర్ కాకపోయినా గంటా మంత్రిగా ఎంతో మంది కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చే స్థాయికి చేరుకున్నారని అంటారు. అలాగే ఆయన సుదీర్ఘ కాలం పాటు మంత్రి పదవులు చేపట్టి తాను అనుకున్న విధంగా విశాఖ జిల్లా అభివృద్ధి కోసం దోహదపడ్డారు అని అంటున్నారు.

**ఆ కోరిక తీర్చుకుని :** ఇక గంటా ఆరున్నర పదుల వయసులోకి అడుగుపెట్టారు. వచ్చే ఎన్నికల నాటికి ఏడు పదులకు చేరువ అవుతారు. దాంతో రాజకీయంగా ఇక తప్పుకుని తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. దాంతో దాదాపుగా గంటాకు ఎమ్మెల్యేగా ఇదే చివరి అవకాశం అని అంటున్నారు. దాంతో ఆయన తన పదవీకాలంలో మంత్రి అయి ఆ హోదాలో తాను ఇంకా చేయాలనుకున్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి సంతృప్తి చెందాలని చూస్తున్నారు అని అంటున్నారు. తాను చంద్రబాబు ప్రోడక్ట్ ఆయన వల్లనే రాజకీయాల్లోకి వచ్చి ఇంతటి స్థానాన్నికి ఎదిగాను అని వినయంగా చెప్పుకునే గంటా పట్ల చంద్రబాబుకు ఎంతో గురి ఉంది. దాంతో విస్తరణలో సీనియర్లకు చోటు ఇస్తారని ప్రచారం సాగుతున్న వేళ గంటా మరోసారి మంత్రి అవుతారని అంటున్నారు. మొత్తానికి ఈసారి గంటా బర్త్ డే వేడుకలు అయితే వేరే లెవెల్ లో జరిగాయి.

గాదరాడ పంచాయతీపై

## అవినీతి ఆరోపణల వెల్లువ

### పంచాయతీ రికార్డులు సీజ్ - సంబంధిత అధికారిని సస్పెండ్ చేస్తారా?

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని గాదరాడ పంచాయతీలో పలు అవకతవకలు జరిగినట్లు సంబంధిత అధికారులు స్పందించి అవినీతిపై నిగ్గు తేల్చాలని గాదరాడ గ్రామానికి చెందిన పిల్లి త్రిమూర్తులు జిల్లా మేజిస్ట్రేట్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన సంబంధిత జిల్లా అధికారిణి గాదరాడ పంచాయతీలోని రికార్డులను పరిశీలించి, ఆ రికార్డులను రాజమహేంద్రవరం తన కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పిల్లి త్రిమూర్తులు విశ్వం





వాయిస్ న్యూస్ విలేకరితో మాట్లాడుతూ గాదరాడ పంచాయతీలో పలు అవకతవకలు జరిగినట్లు తన దగ్గర పక్క ఆధారాలతోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. సంబంధిత అధికారులు తీసుకునే చర్యలను బట్టి, తదుపరి కార్యాచరణ చేపడతానన్నారు. గాదరాడ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉందని, దానిలో పారిశుద్ధ్యం (షిల్ట్) తీయడానికి ఆరు మాసాల్లో రమారమీ 9 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు రికార్డులలో పేర్కొన్నారని, శక్తి స్వచ్ఛంద మిషన్ ద్వారా చేసిన పనులను జెసిపితో చేసినట్లు చూపించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా సచివాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ కు నెలకు 30వేల రూపాయలు జీతం చెల్లిస్తూ, మరో కంప్యూటర్ ఆపరేటర్ బ్యాంకు ఖాతాకు నిధులు వెళ్లవలసిన ఆవశ్యకత ఏంటి అని ప్రశ్నించారు? గ్రీన్ అంబాసిడర్ ల పేరిట వేలాది రూపాయలు అక్రమ మార్గాన్న వెళుతున్నట్లు గుర్తించమన్నారు. తడి,పొడి చెత్త కేంద్రాన్ని సిబ్బందితో నడిపించకపోతున్న, సిబ్బంది పేరుతో వేలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. కనుపూరు రోడ్ లో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రానికి ఫెన్సింగ్ పేరుతో చేసిన పని కంటే, అదనంగా డ్రా చేశారని ఆరోపించారు. గాదరాడ గ్రామంలో వైసిపి హయంలో నిర్మించిన రెండు సచివాలయాల వద్ద, ఇప్పుడు మెరక పేరుతో సుమారు 1.60 లక్షల రూపాయలు బిల్లులు చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రామ సభల పేరుతోను మరో గ్రామంలోని ఫోటోలను చూపించి, ఎక్కడ జరిగినట్లు నిధులు డ్రా చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా అధికారులు ఈ ఆరోపణలపై చిత్త శుద్ధితో దర్యాప్తు చేసి, ప్రజల సొమ్మును దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ విషయంపై మండల పంచాయతీ విస్తరణ అధికారి ప్రతాప్ ను వివరణ కోరగా పంచాయతీ రికార్డులను డిఎల్పిఓ స్వాధీనం చేసుకున్నారని, రికార్డుల్లో అక్కడక్కడ జీఎస్టీ పేరుతో తప్పులు దొర్లాయని, దర్యాప్తు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు. త్వరలో మరికొన్ని గ్రామపంచాయతీలో ఇటువంటి దర్యాప్తులు జరిగే సూచనలు కానవస్తున్నాయి.

కూటమికి వదిలేసినట్లేనా...

## వైసీపీ సంచలనమేనా ?





ఏపీలో కొత్త ఏడాది సరికొత్త రాజకీయాన్ని ఆవిష్కరించనుందా లేదా అన్నది తేలాలి అంటే కొంతకాలం ఆగాల్సిందే. ఏపీలో రాజకీయం ఎపుడూ వేడిగానే ఉంటుంది కదా మళ్ళీ కొత్తగా ఏమిటి అనుకోవచ్చు. మామూలు సమయంలో వేరు, ఎన్నికల వేళ అయితే అది ఇంకా ఎక్కువగా ఉంటుంది. అలాంటిది 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జరగబోతోంది. 2026 వస్తూనే స్థానిక ఎన్నికల సమరానికి తెర తీయనుంది. ఈ ఎన్నికలు మూడు విడతలుగా జరిగే చాన్స్ ఉంది.

**సర్పంచులతో మొదలెట్టి :**

ముందుగా పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. ఎందుకంటే ఈ ఎన్నికలకు రాజకీయ పార్టీల గుర్తులు ఉండవు, జెండాలు అంతకంటే ఉండవు. కేవలం మద్దతుదారులే కనిపిస్తారు. అలా ఈ ఎన్నికల ఘట్టం పూర్తి అయ్యాక ఎంపీటీసీలు, జెడ్పీటీసీల ఎన్నికలు ఉంటాయి. ఇవి రాజకీయంగా గ్రామ సీమల అభిప్రాయాన్ని గట్టిగా వెల్లడిస్తాయి. పైగా మంట పుట్టించే ఎన్నికలుగా ఉంటాయి. ఆ మీదట మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇవి పూర్తిగా అర్బన్ ఓటర్ల మనోగతాన్ని వెల్లడిస్తాయి. ఈ విధంగా జరిగే లోకల్ బాడీ ఫైట్ ఏపీలో రసవత్తరంగా జరగాలీ అంటే కూటమి వర్సెస్ వైసీపీగా భీకర పోరు సాగాల్సి ఉంది.

**కూటమి రెడీగా :** ఇక ఏపీలో అధికారంలో కూటమి ఉంది. మూడు ప్రధాన పార్టీలు అందులో ఉన్నాయి. టీడీపీ జనసేన, బీజేపీ కలసికట్టుగా ఉన్నాయి. ఇక అధికారం చేతిలో ఉంది కాబట్టి లోకల్ బాడీ ఎలక్షన్లలో గెలవడం అన్నది ఒక విధంగా ఈజీ టాస్క్. పైగా 2024 ఎన్నికల ఫలితాలు కళ్ల ముందు ఉండగానే రెండేళ్ళు తిరగకుండానే ఈ ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి పెద్దగా తేడా వచ్చేది ఉండదని అధికార పార్టీ భావిస్తోంది. ఇక నూటికి నూరు శాతం స్ట్రైక్ రేటు సాధించాలని కూటమి భారీ టార్గెట్ ని పెట్టుకుంది. ఈ ఎన్నికలతో గ్రాస్ రూట్ లెవెల్ లో మరింత బలంగా పాతుకుని పోవాలని కూటమి పార్టీలు చూస్తున్నాయి. అదే సమయంలో క్యాడర్ కి కూడా అధికార పదవులు దక్కే ఎన్నికలు కాబట్టి అన్ని పార్టీలు పట్టు బిగిస్తున్నాయి.

**వైసీపీలో చర్చ :** ఇదిలా ఉంటే వైసీపీలో దీని మీద చర్చ సాగుతోందా లేదా అన్నది అయితే ఇప్పటికీ తెలియడం లేదు. లోకల్ బాడీ ఎలక్షన్స్ అంటే ఎక్కువ వ్యవధి కూడా లేదు వైసీపీ ఓటమి పాలు అయి ఏణ్ణర్థం దాటింది. పైగా అధికారం పోయిన పార్టీ అన్ని విధాలుగా సర్దుకోవాల్సి ఉంటుంది. కానీ వైసీపీలో చూస్తే ఆ విధమైన వాతావరణం కనిపించడం లేదు అని అంటున్నారు. అధినేత అడపా దడపా జనంలోకి వెళ్తున్నారు. ఆయన పర్యటనకు జనాలు వస్తున్నారు. అయితే పార్టీలో ప్రతీ నియోజకవర్గం ఇంచార్జిలను సమావేశపరచి వారితో రెగ్యులర్ గా రివ్యూ చేయాల్సి ఉంటుంది. అంతే కాదు పార్టీ పరంగా సరైన దిశా నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకుని పోవాల్సి ఉంది. అధికార పార్టీ ఎటూ దూకుడుగా ఉంటుంది కాబట్టి గట్టి అభ్యర్థులను అన్నింటికీ తట్టుకుని నిలిచే వారిని ఇప్పటి నుంచే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది మరి వైసీపీ ఆలోచనలు ఏమిటి అన్నది తెలియడం లేదని అంటున్నారు. అయితే ఎటూ అధికార పార్టీకే మొగ్గు ఎక్కువగా ఉంటుంది కాబట్టి పోటీ చేయకుండా ఉంటేనే మేలు అని భావిస్తున్నారా అన్నది కూడా చర్చగా ఉంది. జనరల్ ఎలక్షన్స్ మీద టార్గెట్ చేసుకొవడమే బెటర్ అని కనుక ఆలోచిస్తే మాత్రం కూటమికే లోకల్ ఫైట్ ని వదిలేసినట్లుగా భావించాల్సి ఉంటుంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఎయిడ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి
- రాజమహేంద్రి విద్యార్థులు ఎయిడ్స్ పైన ప్రజలకు అవగాహన ర్యాలీ
- ఎయిడ్స్ ని దూరం పెట్టాలి కానీ..ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిని కాదు...
- జార్ఖండ్ మాజీ ఎమ్మెల్యే సెక్రెటరీ ఏఐసీసీ అంబ ప్రసాద్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం ఉదయం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పి.జి.కళాశాల ఆధ్వర్యంలో రత్నంపేట లో జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఐదవ రోజులో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటర్లు ఎయిడ్స్ వ్యాధి పై ర్యాలీ మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జార్ఖండ్ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే కుమారి అంబా ప్రసాద్ మరియు రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టి.కె విశ్వేశ్వరరెడ్డి విచ్చేసి ఎయిడ్స్ ర్యాలీని ప్రారంభించారు. ముందుగా జార్ఖండ్ మాజీ ఎమ్మెల్యే అంబా ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎయిడ్స్ అంటే ఒక ప్రాణాంతకర వ్యాధి అని అది సోకిన వారందరూ మరణించేవారని ప్రస్తుత కాలంలో ప్రభుత్వాలు ఎయిడ్స్ గురించి ప్రజలందరికీ బాగా అవగాహన కల్పించడం వలన మన భారతదేశంలో ఎయిడ్స్ అనేది తగ్గిపోయిందని అయినా కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎయిడ్స్ బారిన పడకుండా ఉండాలని విద్యార్థులకు, ప్రజలకు తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధి దేశంలో తగ్గుతుంది కదా అని ప్రజలు, ప్రభుత్వాలు అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వాలు ప్రజలకు ఎప్పటికప్పుడు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి కే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది ఒక అంటూ వ్యాధి కాదని ఎయిడ్స్ వచ్చిన వారిని మనం తాకిన మనకి ఎటువంటి ప్రమాదం ఉండదని అది కేవలం రక్తం నుంచి మాత్రమే వ్యాపిస్తుందని అందువలన ఎయిడ్స్ ని దూరంపెట్టాలి కానీ ఎయిడ్స్ వచ్చిన మనిషిని దూరం పెట్టకూడదని సరైన పౌష్టిక ఆహారము మందులు తీసుకుంటే ఎయిడ్స్ వచ్చిన వారికి మరణం రాకుండా ఉండవచ్చని విద్యార్థులకు ప్రజలకు తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు రత్నంపేట ఏరియాలో ఎయిడ్స్ పై ర్యాలీగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ దంటు వీర వెంకట్రావు, మాజీ పీ.వో. లక్ష్మీ ప్రవీణ, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ మౌనిక, శాంతి, సురేష్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తగరం సురేష్ నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర
- సురేష్‌ను పలువురు ప్రముఖులు, మిత్రులు అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బీజేపీ నాయకులు తగరం సురేష్‌కు రాజమహేంద్రవరం స్థానిక క్వారీ సెంటర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర చేతుల మీదుగా మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తగరం సురేష్ నియమించినట్లు ప్రకటించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా తగరం సురేష్ మాట్లాడుతూ నాపైన విశ్వాసం ఉంచి తూర్పుగోదావరిజిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు పిక్కినాగేంద్ర, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, పార్టీ కుటుంబ సభ్యు లందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు, రాబోయే రోజుల్లో బీజేపీని పూర్తి స్థాయిలో నూతన జిల్లా మోర్చా విభాగాన్ని నిర్మాణం చేయబోతున్నాం, అలానే నాతోపాటు వివిధ విభాగాల మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మిత్రులందరికీ అభినందనలు తెలిపారు. పలువురు ప్రముఖులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నసమారాధన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో షష్టి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ చైర్మన్ పేరూరు విజయలక్ష్మి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నల్లా మున్సిపల్ చైర్మన్ రెడ్డి, అనంతలక్ష్మి సత్యవతి, నల్లా స్వామి, సుబ్బాలమ్మ గుడి దేవస్థానం మాజీ చైర్మన్ పుల్లయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, నాగిరెడ్డి పూర్ణమ్మ, మట్టపర్తి భారతి, ధర్మకర్త మండలి సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేశారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు రాము, ఉపసర్పంచ్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, పేరాబత్తుల నాగభూషణం, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, ముత్తబత్తుల రమణ, దేవరపల్లి వీరేష్ కుమార్, మంద గెద్దయ్య, మాడ మాధవి, విత్తనాల ప్రసాదు, కుడుపూడి నారాయణమూర్తి, కెత దుర్గారావు, నాగబత్తులు సాంబమూర్తి, పిండి సీతారామయ్య, కాంద్రేకుల రాంబాబు, కొడమంచిలి సత్యనారాయణ,కేతా శివన్నారాయణ, కేతా వీరస్వామి,నాగబత్తుల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎందరో మహిళల పోరాటాల ఫలితమే

# నేటి శక్తివంతమైన మహిళా..

## సప్త శక్తి సంగం కార్యక్రమంలో డాక్టర్ బొబ్బా విజయలక్ష్మి...



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సనాతన భారతదేశంలో ఎందరో మహిళలు తమ వీరోచిత పోరాటాలతో ఎంతో శక్తివంతమైన మహిళలు గా సమాజంలో నిలిచారని ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బొబ్బా విజయలక్ష్మి అన్నారు. మండపేట శ్రీ వాణి విద్యా విహార్ స్కూల్ వద్ద ఐ పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సప్త శక్తి సంగం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీ ల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుందని నిర్వాహకులను అభినందించారు. సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన పలువురు నారీమణుల వేషధారణలో విద్యార్థులు కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. వీరిలో దుర్గాబాయ్ దేశముక్, డొక్కా సీతమ్మ, సావిత్రి భాయ్ పూలే వేషధారణలు విశేషంగా అలరించాయి. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.రేణుక, వి. కావ్యలు వక్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పరంగా మాట్లాడండి.. వ్యక్తిగత దూషణలు విమర్శలు వద్దు..

## అమలాపురం పార్లమెంట్ కలవడం లేదనేది తన ఉద్దేశం - మండపేట విలీనంపై వ్యతిరేకం కాదు - పరిపాలన రెవెన్యూ పరంగా విలీనమైంది : ఎమ్మెల్సీ తోట

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయపరంగా మాట్లాడాలని వ్యక్తిగత విమర్శలు దోషణలు వద్దని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు మండపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హితవు పలికారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగేశ్వరరావు, లీలాకృష్ణలు తాను విలీనం విషయంలో తప్పుదారి పట్టిస్తున్నట్లు ఊగిపోతూ మాట్లాడవలసిన అవసరం లేదన్నారు. వ్యక్తిగత పదాలు వాడాల్సిన అవసరం అంతకంటే లేదని పేర్కొన్నారు. అమలాపురం పార్లమెంట్ స్థానంలో మండపేట యధావిధిగా ఉంటుందని దీనిపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు మాత్రమే తాను ఆ ప్రకటనలో పేర్కొన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ పరిపాలన పరంగా తూర్పుగోదావరి జిల్లాలో వెళుతున్నామని పార్లమెంట్ వెళ్లడం లేదని చెప్పానే తప్ప ఎవరిని ఉద్దేశించి ఎటువంటి వ్యాఖ్యలు తాను చేయలేదని గుర్తు చేశారు. దీనిపై వేగుళ్ళ వీరంగం చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. అప్పటి ప్రభుత్వం పార్లమెంటు పరిధిలో జిల్లాలను ఏర్పాటు చేస్తే, ఇప్పటి ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అమలాపురం పార్లమెంటు యధావిధిగా ఉంటుందని చెప్పడమే తన వ్యాఖ్యల ముఖ్య ఉద్దేశమని పునర్ఘటించారు. పరిపాలన రెవెన్యూ రాజమండ్రి వెళ్ళిందన్నారు. పార్లమెంటు స్థానాల వికేంద్రీకరణ పునర్విభజన



కేవలం కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం పరిధిలోని విషయమని స్పష్టం చేశారు. తనను వ్యక్తిగతంగా దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా అంతకంటే ఎక్కువ స్థాయిలో దూషించే సత్తా ఉందని పేర్కొన్నారు. జోగేశ్వరరావు జీవితమంతా కడిగేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పిచ్చి జోగేశ్వరరావుకు ఎక్కిందని ఘాటుగా విమర్శించారు. తను మాట్లాడింది ఏంటి దానిపై పిచ్చికుక్కను తరిమి కొట్టినట్టు కొట్టాలని వేగుళ్ళ పేర్కొనడం ఏమిటని దీనికి దానికి పొంతన ఉందా అంటూ నిలదీశారు. ఒకవేళ పిచ్చికుక్క ఎగిరి కంఠం కరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. తను ఎప్పుడు రాజకీయపరంగా విమర్శలు చేస్తానని వ్యక్తిగత విమర్శలకు తన జీవితంలో చోటు లేదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావృత్తమైతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలకు అవగాహన చేయడం కోసం మాత్రమే మీడియా సమావేశంలో తాను మాట్లాడానని ఎక్కడ వేగుళ్ళపై తప్పుగా అవమానంగా మాట్లాడి ఉంటే రుజువు చేయాలని సవాల్ చేశారు. వేగుళ్ళ ప్రస్తావనే తాను ఎత్తలేదన్నారు. తనకు రామచంద్రపురం ప్రేమ ఉంటుందన్నారు. అలాగని మండపేట నియోజవర్గంలో ఎటువంటి వ్యతిరేక కార్యకలాపాలు తాను చేయలేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం హయాంలో తాను ఇన్చార్జిగా ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. జోగేశ్వరరావు లీలాకృష్ణలు ఇద్దరు కలిసి ఇటువంటి విధానాలు అవలంబిస్తున్నారన్నారు. ఇక్కడ ఇంకొకడు ఉండకూడదని మీరు మీరు మాట్లాడుకుని చేస్తున్న విధానంగా ఉందని విమర్శించారు. తాను మాట్లాడింది ఏమిటని, ఆయన మాట్లాడిన మాటలు ఏంటని పక్కనపెట్టి చూడాలని ఎవరికీ పిచ్చికుక్క కరిసిందో ఎవరికి సిగ్గు ఉందో తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. తాను వ్యక్తిగతంగా మాట్లాడితే వారికి ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. వారు మాట్లాడిన మాటలు కంటే తాను ఎక్కువ మాట్లాడిన గలనని చెప్పారు. తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. విలీనాన్ని తాను తప్పు పట్టలేదని మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి టౌన్ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, 8, 16 వార్డుల కౌన్సిలర్లు మందపల్లి రవికుమార్, మెండు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి కోణాల చంద్రబోస్, వైసీపీ నాయకులు పిల్ల వీరబాబు వాసంశెట్టి రాధాకృష్ణ,వెంటూరు సర్పంచ్ వాసంశెట్టి వెంకటరమణ, మార్త వరప్రసాద్, వీరి సత్యనారాయణ, యారమటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# విలీనాన్ని అడ్డుకోవడం ఎవరితరం కాదు...

## అడ్డొస్తే వైసిపికి గోరి కడతాం... ధూళి జయరాజు హెచ్చరిక...

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో మండపేట విలీనాన్ని ఆపడం ఎవరితరం కాదని మండపేట నియోజకవర్గ జెఏసి సభ్యులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక వేళ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అడ్డు కోవడానికి యత్నిస్తే మండపేట నియోజక వర్గంలో వైసిపికి గోరి కడతామని హెచ్చరించారు.మండపేట నియోజకవర్గం అందరి ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విలీనాన్ని 99.99% చేయడం జరిగిందన్నారు. ఈ విషయం ఇప్పటికే మనందరికీ తెలిసిందేన్నారు. ఆనాడు జిల్లాల పునర్విభజన సమయంలో వైసిపి వారికి కావలసిన విధంగా పలుచోట్ల మార్పులు తీసుకొని మండపేట ను మాత్రం అన్యాయంగా అమలాపురంలో కలిపి ప్రజాగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. విలీనానికి అడ్డుపడ్డ దుర్మార్గులు వైఎస్ఆర్సిపి వారే అన్నారు. ఈ



నేపథ్యంలో నాలుగు ఏళ్లు తరవాత మండపేట నియోజవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో కలవడంతో ప్రజల ఆనందాన్ని చూసి జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది ఏ రకంగా అయినా సరే అడ్డుకుందామని కుట్ర చేయడం అంటే ఈ నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి గోరీ కట్టడం అవుతుందని హెచ్చరించారు. రాజమండ్రిలో కలిపే విలీనం ఆగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజ్ తోట త్రిమూర్తులు కు సవాల్ విసిరారు. తోట త్రిమూర్తులు విలువ లేని వ్యక్తివన్నారు. ఆయన స్వార్ధ ప్రయోజనాల కోసం పూటకు ఒక పంచన చేరతారని దుయ్యబట్టారు. స్వార్థ ప్రయోజనాల కుట్రలో భాగమే రామచంద్రపురం నియోజవర్గం అధోగతి పాలు అయిందని విమర్శించారు. మండపేట నియోజకవర్గంను కూడా అదే విధంగా చేయాలని కుట్ర చేస్తున్నవని విమర్శించారు. ఇప్పటికే మండపేట నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పాత్ర ఈ నియోజకవర్గంలో జీరో అని ఎద్దేవా చేశారు. గారడీ మాటలతో ఈ నియోజకవర్గంలో ప్రజలను మోసం చేయలేవన్నారు. ఈ నియోజకవర్గానికి ఆర్డిఓ ఆఫీస్ ,కోర్టు తెచ్చుకునే దమ్ము తమకు వుందన్నారు. అతి త్వరలో తెచ్చి నిరూపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మోరంపూడి సూరిబాబు, గాలింకి నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### సూపరిండెంట్ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో

# ఎయిడ్స్ డే ర్యాలీ




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పురస్కరించుకొని సోమవారం మండపేటలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిసి డి.నాగలక్ష్మి, వై.త్రిశిల్ల ఎయిడ్స్ రహిత సమాజానికి కృషిచేయాలని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, బావన, శిరీషా, ప్రశాంతి, డాక్టర్ సంధ్య, హెడ్ నర్సు మాధురి, పియంపి జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, లయిన్స్ క్లబ్ అధ్యక్షులు బొల్లంరెడ్డి సత్యనారాయణ, సెక్రటరీ నాగేంద్ర, లయిన్స్ డిసి కాళ్లబాబు, కోనే వీర్రాజు, కురసాల సత్యనారాయణ, చెన్నా రాంబాబులు రోగులకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పియంపిలు ఇరవాడ రవికుమార్, గాలింకి నాగేశ్వరరావు, ఏడుకొండలు, నరేష్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ ర్యాలీ



**ఏటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గౌరీదేవి పేట పరిధిలో గల తోటపల్లి సీతాపురం గ్రామాలలో సోమవారం డాక్టర్ శ్రీదేవి హెల్త్ సిబ్బంది ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలో ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి పై ప్రజలకు అవగాహన, నివారణ, అపోహలు మరియు ఏఆర్టి చికిత్స గురించి వివరించడం జరిగింది. రక్షణ లేకుండా లైంగిక సంబంధం, కలుషిత సూదులు, స్క్రీనింగ్ చేయని బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్, తల్లి నుండి పుట్టబోయే శిశువుకు స్పర్శ, కలిసి భోజనం, చేతులు కలపడం, దగ్గు-తుమ్ముతో వ్యాపించదు అని తెలియచేసారు. ఈ కార్యక్రమలో డాక్టర్ శ్రీదేవి మరియు హెచ్.వీ లక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్ స్,ఏఎన్ఎంస్ ఆశాలు పాల్గొన్నారు.

# నిరుపేదకు చికిత్స కోసం ఆర్థిక సహాయం చెయ్యండి



**ఏటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో నెల్లిపాక గ్రామానికి చెందిన ఊకె శివ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి చిన్న చిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈ మధ్య గుండాల దగ్గర జరిగిన ఆక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడ్డాడు. ఆర్థిక స్తోమత లేనందువల్ల దాతల కోసం సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. సహాయం చేసేవారు ఈ నంబర్‌కు ఫోన్ పే 9381343126 (షేక్ షబీర్) ద్వారా సహాయపడగలరని అభ్యర్థిస్తున్నాడు.

# సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం : ఎస్‌పి రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం (డి పి ఓ) నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, ఐ.పి.ఎస్, జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

**అర్జీల స్వీకరణ:** జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.పి శ రాహుల్ మీనా ఐ పి ఎస్ ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

**ప్రధాన సమస్యలు:** ఈ కార్యక్రమంలో 25 ఫిర్యాదులు వచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.

**అధికారులకు ఆదేశాలు:** స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

**భరోసా:** ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి రాహుల్ మీనా ఐపిఎస్, అడిషనల్ ఎస్.పి ఏవిఆర్‌పిబి ప్రసాద్‌తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధూళి జయరాజుపై వైసీపీ నేతల విమర్శలు...

## ఎవరి చెంచా కింద పని చేస్తున్నావో ప్రజలకు తెలుసు...



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సోమవారం మండపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నేతలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను విమర్శిస్తూ మాట్లాడిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజు పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్కా సింహాచలం, మాజీ వైసిపి పట్టణ ఆధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ ముమ్మిడివరపు బాపిరాజు ధూళి జయరాజును ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను విమర్శించే స్థాయి, వయసు, సత్తా, దన్ను గానీ నిను లేవు. ఇది నీకు తెలుసు, మండపేట ప్రజలందరికీ తెలుసు. నోరు అదుపులో పెట్టుకుని జాగ్రత్తగా ఉండు అంటూ నేతలు సవాల్ విసిరారు. మండపేట విలీనం విషయంలో వాస్తవాలను దాచి, ప్రజలను తప్పుద్రోవ పట్టించేందుకు ధూళి జయరాజు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. మండపేట విలీనానికి సంబంధించిన వాస్తవ రూపం చెప్పగానే ఎందుకు నీకు అంత ఉలిక్కిపాటు? పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మారలేదు అన్నది నిజమే కదా, 99.99 శాతం మండపేట నియోజకవర్గం అమలాపురం పార్లమెంటు లోనే ఉంది. అయినా నీకు ఎందుకింత కంగారు? అని ప్రశ్నించారు. జేపీసీ ద్వారా మొత్తం మండపేట విలీన ప్రక్రియ మీ ద్వారా అయిపోయింది అన్న భ్రమలో ఉన్నారేమో వాస్తవం అది కాదు మా ఎమ్మెల్సీ త్రిమూర్తులు ఆదేశాల మేరకు మండపేట అర్బన్ రూరల్, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల్లో కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి మెంబర్లందరూ పూర్తిస్థాయిలో మద్దతు పలికాము కాబట్టే ఈ విలీని ప్రక్రియ ముందుకు సాగింది. పార్లమెంట్ నియోజకవర్గాలను జిల్లాల్లుగా మారుస్తానని మాట ఇచ్చి, ఆ మాట ప్రకారమే చేశాము మేము అడ్డుపడటం లేదు. కానీ మీరు చేసిన అప్రజాస్వామిక విలీనం గురించి ప్రజలకు వాస్తవాలు చెప్పాం అని స్పష్టం చేశారు. పరిపాలన వికేంద్రీకరణ పేరుతో ప్రజలకు పరిపాలనను దూరం చేశారు అని విమర్శించారు.ధూళి జయరాజుకు గట్టి హెచ్చరికలు జారీ చేస్తూ, వైసీపీకి 40 శాతం ఓటు షేర్ ఉంది. మీలాంటి ఉడత ఊపులకి భయపడేది లేదు. వైసీపీకి గోరి కట్టడం మీ తరమే కాదు ఎవ్వరి తరం కూడా కాదు అంటూ ఇదే ధోరణితో సాగితే నీకు నువ్వే గోరి కట్టుకుంటావు అనే విషయాన్ని నీ పదజాలం ద్వారా తెలుస్తుంది అని ఘాటుగా మండిపడ్డారు. అంతేకాకుండా, రామచంద్రపురం నియోజకవర్గానికి ఆర్డీఓ కార్యాలయం తెచ్చి మహర్దశ కల్పించిన వ్యక్తి తోట త్రిమూర్తులు. మండపేట నియోజకవర్గంలో ప్రతిపక్షం 60 వేల ఓట్లకు పైగా ఉంది, జీరో కాదు ఈ విషయాలు తెలుసుకొని మాట్లాడు అని ధూళి జయరాజును హెచ్చరించారు.నువ్వు ఎవరి చెంచా కింద పని చేస్తున్నావో, ఎవరు చెప్తే ఈ ప్రెస్ మీట్ పెట్టావో మండపేట ప్రజలందరికీ తెలుసు అంటూ వైసీపీ నేతలు ధూళి జయరాజుపై ఏకధాటిగా విరుచుకుపడ్డారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం, 02 డిసెంబర్ 2025
www.viswamvoice.com





రైతు సేవా కేంద్రం పరిధిలో

# వర్క్ షాపులు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ మూడో తేదీ బుధవారం రైతు సేవా కేంద్రం పరిధిలో వర్క్ షాపులు పకడ్బందీగా నిర్వ హించి రైతు సమస్యలను తెలుసుకుని క్రోడీకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వ్యవసాయ మత్స్య ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత నెల 24 నుండి ఆరు రోజులు పాటు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో, 1,45, 345 రైతు కుటుంబాలను గుర్తించి ఫోటోలతో సహా డేటా బేస్ సర్వర్లో క్యాప్చర్ చేయడం జరిగిందన్నారు. రైతు సేవా కేంద్రాల వారిగా వర్క్ షాపులు నిర్వహించి రైతు సమస్యలను గుర్తించి క్రోడీకరించి నివేదిక రూపొందించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత రబీ రాబోయే ఖరీఫ్ రాబోయే రబి రైతు వారీగా సమస్యలను అడిగి తెలుసుకుని పంటలు మార్పిడి విధానం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానాల పట్ల రైతాంగం అన్ని విధాల మక్కువ చూపేటట్లు ప్రోత్సహించాలన్నారు.రబీ సీజన్లో బోరు బావుల కింద వరి సాగును చేయరాదని సూచించారు. పంటల సాగు ద్వారా దిగుబడిని పెంచడం పెట్టుబడి వ్యయాన్ని తగ్గించాలని సూచించారు గో ఆధారిత సేంద్రీయ ప్రకృతి సాగు విధానాల ద్వారా సేంద్రియ ఉత్పత్తుల తయారీకి ప్రత్యేక చొరవ చూపాలని తద్వారా స్థూల విలువను పెంచాలని సూచించారు సేంద్రియ ఉత్పత్తులతో మానవుని జీవన ప్రమాణాలు పెరిగి ఆరోగ్యాలు మెరుగు పడతాయన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రెండవ దఫా వినియోగించే యూరియా వినియోగంలో 20 శాతం తగ్గించి దాని స్థానే నానో యూరియాను ప్రోత్సహించాలన్నారు. మత్స్యశాఖ కార్యకలాపాలపై సమీక్షిస్తూ గ్రామాల వారిగా లక్ష్యాలు నిర్దేశించి చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లాఉద్యాన అధికారి బీవీ రమణ జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విమాన సర్వీసుల అభివృద్ధిపై దృష్టి సారించండి

**కోరంగిలో విమానాశ్రయం ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి**

**విమానయాన శాఖ మంత్రిని కోరిన ఎంపీ హరీష్ బాలయోగి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సర్వీసులు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడును అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయాలలో విమాన రాకపోకలు, ఎక్కువ మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాలు, విపరీతంగా పెరిగిన టికెట్ ధరల కారణంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను మంత్రి తో చర్చించినట్లు చెప్పారు. మన రాష్ట్రాన్ని వారణాసి, సూరత్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు ప్రత్యేక సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. తిరుపతి వంటి క్షేత్రానికి పెరుగుతున్న రద్దీ దృష్ట్యా విమాన సర్వీసులు డిమాండ్ కూడా పెరుగుతుందని అలాగే రానున్న పుష్కరాలకు రాజమండ్రి విమానాశ్రయానికి కూడా డిమాండ్ ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుకు కృషి చేయాలని హరీష్ మంత్రిని కోరారు. అలాగే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు మండలం కోరింగ గ్రామంలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు ను కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి వెల్లడించారు.

పుష్కరాలను విజయవంతం చేయడానికి

# ప్రభుత్వం కృషి చేస్తుంది : ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి డెల్టాను పూర్తిగా ఆధునీకీకరణ చేయాల్సి ఉంది రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం గోదావరి డెల్టాను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ధవలేశ్వరం బ్యారేజీ వద్ద తూర్పు డెల్టాకు రబీ సాగు నీటి విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోదావరి నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు డెల్టా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సహచర ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలతో కల్సి రబీ సాగు నిమిత్తం తూర్పు డెల్టాకు సాగునీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం బ్యారేజీ నిర్వహణ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై, మరమ్మతులకు నోచుకాలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ.150కోట్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. కాటన్ మహాశయుడు 150 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వ్యవస్థను తిరిగి మనం రక్షించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రైడర్ సర్వే నిర్వహించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన తర్వాత గోదావరి డెల్టా పూర్తిగా ఆధునీకరించడానికి అంచనాలు సిద్ధం చేస్తారని తెలిపారు.లాకులు, స్లూయిజ్లు, యూటీలు, మురుగునీటి పారుదలవ్యవస్థ మొత్తం అన్నిటిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉందన్నారు. దాన్ని సాధించడం కోసం ప్రజా ప్రతినిధులు అందరూ కృషి చేస్తామన్నారు. అలాగే గోదారమ్మ ధవళేశ్వరం నుంచి గౌతమీ, వశిష్టలుగా సముద్రం వైపుకు వెళుతుందని, ఈ పవిత్ర ప్రాంతంలో పుష్కరాలకు చేయాల్సిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున రూపొందించుకుని విజయవంతం చేయడం కోసం ముందుకు వెళ్తామన్నారు. రైతాంగానికి కూడా ఆదాయం వచ్చే విధంగా అన్నదాతలకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా, లాభాలు వచ్చే విధంగా చేయడానికి ప్రణాళికలతో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పండించిన పంటను అమ్ముకుంటే ధాన్యం సొమ్ములు జమ కావటం గగనమయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వంలో 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాలో జమ చేస్తామని చెప్పినా నాలుగైదు గంటల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని అన్నదాతలు, ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# పసలపూడి భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సుభాష్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం పసలపూడి గ్రామంలో గల శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పరిటాల శ్రీనివాస్, కేదార్లు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు జరిగించారు. అనంతరం మంత్రి హారతులు, ఆశీర్వచనం పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు కర్రి రామారెడ్డి, మండ బ్రహ్మారెడ్డి, మండల వికాస్ రెడ్డి, నల్లమిల్లి భాస్కర్ రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తి వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకకు హాజరై, ఆశీర్వదించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలంలోని అవిడి, పుల్లెలవారిపేటలో జరిగిన పల్లి వారి పుష్పాలంకరణ వేడుకకు హాజరై, ఆశీర్వదించిన డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, జిల్లా వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ రావులపాలెం గోదావరినది మధ్యలో గుర్తుతెలియని మృతుదేహని సి ఐ ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ సిబ్బంది పలువురు సాయంతో బయటకుతీశారు. ఎస్సై మాట్లాడుతూ గుర్తతెలియని వ్యక్తి చనిపోయి మూడు రోజులు కావచ్చునని ఎస్సై తెలిపారు. సుమారు అతని వయసు 50 సంవత్సరాలు ఉంటుందని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక హాస్పిటల్ కి తరలించారని ఎస్సై వివరించారు పూర్తి వివరాలు దర్యాప్తు చేసి వెల్లడిస్తామని ఎస్సై నరేష్ తెలియజేశారు.

డిఎల్డివో రాజేశ్వరరావును కలిసిన

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవోలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామ,వార్డు సచివాలయాలు (జివిఎస్డబ్ల్యూఎస్) ఇన్చార్జ్ నోడల్ అధికారిగా ఉన్న కొత్తపేట డివిల్డివో రాజేశ్వరరావును నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవోలు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పరిచయం చేసుకున్నారు. మండల స్థాయి గ్రామ సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవోలుగా జిల్లా కలెక్టర్ ఇటీవల 22 మందిని నియమించిన విషయం తెలిసిందే. వారంతా సోమవారం ఆయా మండలాలలో భాధ్యతలు చేపట్టి అనంతరం కొత్తపేటలో రాజేశ్వరరావు ను కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ జివిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోలు ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.ఆయనను కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలలో వెంటూరి అమరనాథ్ చౌదరి (రావులపాలెం),జివిఎస్ నారాయణ (కొత్తపేట), ఎస్ అనిల్ కుమార్ (మండపేట) వివిఆర్కె రాజు (రాయవరం),వి. శ్రీరామచంద్రమూర్తి (కపిలేశ్వరపురం),రాజమోహన్ (అయినవిల్లి), అబ్బాస్ అలీ (అంబాజీపేట) తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ & సైబర్ క్రైమ్‌పై

# అవగాహన సదస్సు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట జెడ్ పి హెచ్ స్కూల్ నందు డ్రగ్స్ ప్రమాదాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు రావులపాలెం సిఐ విద్యాసాగర్ కొత్తపేట ఎస్సై ఎన్ సురేందర్ హాజరై విద్యార్థినిలకు డ్రగ్స్ వాటి వల్ల ఏర్పులే దుష్ప్రభావాలు వ్యవస్థపై జాగ్రత్తలు సైబర్ క్రైమ్‌పై అవగాహన మోసాలు నుండి ఎలా రక్షించుకోవాలి యువత భవిష్యత్తుకు రక్షణకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో

# అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం 3వ వార్డులో "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " పంపిణీ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఇంటింటికి తిరిగి పెన్షన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఏడిద శ్రీను, యాళ్ల గంగాధర రామారావు, వలవల శివ రావు, చవటపల్లి రఘు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం

**పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం చొప్పెల్ల లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. నియోజకవర్గంలో 52 వితంతు నూతన పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. ఆత్రేయపురం మండలంలో 09, రావులపాలెం మండలంలో 13, కొత్తపేట మండలంలో 14, ఆలమూరు మండలంలో 16 మొత్తం 52 మంది లబ్ధిదారులకు డిసెంబర్ నుంచి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 42,257 మందికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు.మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.43 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంటూరులో ఇరు దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణం స్వీకారం





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వెంటూరు గ్రామ శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీ కేశవ పట్టాభిరామస్వామి వారి దేవస్థానాల నూతన ధర్మ కర్తల మండలి, ఎక్స్ అఫిషియో సభ్యుల ప్రమాణ స్వీకారాలను సోమవారం నిర్వహించారు. దేవాలయ ముఖ మండపం లో ఎండోమెంట్ ఆఫీసర్ శోభారాణి గారి ఆధ్వర్యములో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పది, పదిగా ఇరవై మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం కు చైర్మన్ గా గుత్తుల శ్రీనివాస్, శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానం కు చైర్మన్ గా వల్లూరి వెంకటరావు(శీను)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, గ్రామ టీడీపీ, చెల్లూరు సొసైటీ అధ్యక్షులు దేవళ్ళ వెంకట్రావు, జనసేన అధ్యక్షులు గొడితి సత్యం, ఉపసర్పంచ్ నున్న ప్రదీప్ కుమార్, చిరట్ల అప్పారావు, వాసంశెట్టి శివప్రసాద్, మేడిశెట్టి రాంబాబులు హాజరై ట్రస్టు బోర్డుల చైర్మన్లు, బోర్డు సభ్యులను అభినందించారు.

# ఇది మంచి ప్రభుత్వం.. మంచే చేస్తుంది..



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలు ప్రకారం కొత్తపేట గ్రామంలో బాలయోగి పేట పెంక్షన్ దారులైన పరమట సుజాతకు రావులపాలెం జేఎస్ ఆస్పటల్‌లో నేరుగా ట్రీట్మెంట్ జరుగుతున్న ఆసుపత్రికి వెల్లి నేరుగా పెంక్షన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సోషల్ మీడియా కోర్డినేటర్ పాలంగి శ్రీను మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఇదే మంచి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు అని తెలియజేశారు.

# మానవజాతికి జీవితం సారం నేర్పే నిఘంటువు "భగవద్గీత"

**వెదురుపాకలో శ్రీమద్భగవద్గీత ఆవిర్భావ, దినోత్సవం గీతా జయంతి వేడుకలు**

**భగవద్గీత తత్వాన్ని బోధించిన శ్రీ గాయత్రి ఆస్థాన పీఠాధిపతి ఇటికిరాల సుబ్రహ్మణ్య శర్మ**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మానవజాతికి భగవద్గీత జీవితం సారాన్ని నేర్పించే నిఘంటువు అని, ప్రపంచంలోని ఏ గ్రంథానికి లేని ప్రత్యేకత భగవద్గీతకు మాత్రమే ఉందని అందుకే గీతాజయంతి జరుపుకుంటామని శ్రీ గాయత్రి ఆస్థాన పీఠాధిపతి శ్రీ ఇటికిరాల సుబ్రహ్మణ్య శర్మ వివరించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వెదురుపాక గ్రామంలో శ్రీమద్భగవద్గీత ఆవిర్భావ దినోత్సవము, గీతా జయంతి సందర్భంగా శ్రీ గీతాజ్ఞాన మందిరం వద్ద సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి మందిర నిర్వాహకులు, ఆధ్యాత్మికవేత్త సత్తి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత 18 అధ్యాయముల సామూహిక పారాయణ, శ్రీకృష్ణ అష్టోత్తర శతనామ పూజ, తదుపరి గీతా యజ్ఞం ను శ్రీ అంగర జనార్ధనాచార్యులు యజ్ఞబ్రహ్మగా, కొంకుదురు గ్రామానికి చెందిన నల్లమిల్లి శివరామ కృష్ణారెడ్డి, లక్ష్మీ బిందు దంపతులు పీటల మీద కూర్చుని జరిపించారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి ఆస్థాన పీఠాధిపతి శ్రీ ఇటికిరాల సుబ్రహ్మణ్య శర్మ భగవద్గీత తత్వాన్ని వివరిస్తూ భగవద్గీత మానవజాతికి నిఘంటువు అని, ప్రపంచంలో ఉన్నటువంటి ఏ గ్రంథానికి లేని ప్రత్యేకత భగవద్గీతకు మాత్రమే ఉందని, అందుచేతనే గీతాజయంతి జరుపుకుంటామని అన్నారు. తదుపరి వైజయంతి కూచిపూడి నృత్య బృందం నృత్యకారిణి కుమారి పద్మ వైజయంతి శిక్షణలో కూచిపూడి నృత్యం నేర్చుకున్న చిన్నారులు నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుని, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చిన్నారులకు ప్రముఖ వైద్యులు జి.ఎస్.ఎన్ రెడ్డి సతీమణి రాయవరం గ్రామ మాజీ సర్పంచ్ వరలక్ష్మి అభినందన జ్ఞాపికలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణను జరిగించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి వీర వెంకట సత్యనారాయణ, పడాల శివ మణికంఠ రెడ్డి, సత్సంగ సభ్యులు భక్తులు, గ్రామస్తులు, పరిసర గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమలాపురం పట్టణం, మున్సిపల్ 19,20,21 వార్డుల్లో పింఛన్ల పంపిణీ..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం, మున్సిపల్ 19, 20, 21 వార్డుల్లో సోమవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో పట్టణ టీడీపీ కమిటీ చైర్మన్ తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అధికారి జయ వెంకట లక్ష్మి బాబ్జి, డైరెక్టర్ కంచిపల్లి శ్రీ నాగ మహాలక్ష్మి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్పర్సన్ పేరూరి విజయలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు చిక్కాల రాంబాబు, తిక్కా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన

# జనసేన నాయకుడు చంద్రశేఖర్

## నూతనంగా ఎన్నికైన ప్రతీ ఒక్కరు రైతుల అభివృద్ధికి కృషి చేయాలి : రూరల్ ఎమ్మెల్యే పంతం





**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్మ నూతన కమిటీ చైర్మన్‌గా కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గొల్లపల్లి చంద్రశేఖర్ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం నడకుదురు వ్యవసాయం మార్కెట్ కమిటీ లో కరప సబ్ డివిజన్ కార్యాలయంలో కరప, కాజులూరు తాళ్లరేవు వ్యవసాయ శాఖ అధ్యక్షతన ఆత్మ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కూటమి నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలిత కరప సహాయ వ్యవసాయ సంచాలకులు కాకాడ బాబురావు ఆత్మ కమిటీ యొక్క విశిష్టత వాటి ప్రయోజనాలు చేయవలసిన విధి విధానాలను వివరించారు. అనంతరం కమిటీ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ తన 21 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఈ కమిటీ రాజకీయ దృష్టితో కాకుండా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా పనిచేయాలని. కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గొల్లపల్లి చంద్రశేఖర్ జన సేవాదళ్ స్థాపించి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు లక్షలాది రూపాయలు అందజేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సేవ దృక్పథం కలిగిన వ్యక్తి ఆత్మ కమిటీ చైర్మన్ కు అర్హుడుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతు అంతరించే పరిస్థితికి వెళుతున్న ఇటువంటి పరిస్థితుల్లో రైతుల వ్యవసాయ రంగంలోని సాంకేతిక అభివృద్ధి, మార్కెటింగ్ సహకారం, రైతుల సంక్షేమానికి పెంపొందించడానికి ఈ కమిటీ కీలకంగా కృషి చేయాలని కోరారు. తనకు ఈ అవకాశమిచ్చిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కు ఈ సందర్భంగా చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఐ. సత్య కరపవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, కరప సొసైటీ చైర్మన్ భవాని శంకర్,జనసేన సీనియర్ నాయకులు భోగి రెడ్డి కొండబాబు, జనసేన కరప మండల అధ్యక్షులు బండారు మురళి, యండమూరి గ్రామ సర్పంచ్ మారెళ్ళ శివ, జనసేన పార్టీ కరప మండలఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, నడకుదురు గ్రామ అధ్యక్షులు భాస్కర్ తమ్మయ్య, పెనుగుదురు సొసైటీ డైరెక్టర్ సింగంపల్లి నాగేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకులుచీపురుపల్లి జయేంద్ర బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులుయాసలపు విష్ణుమూర్తి,మాజీ సర్పంచ్ యాసలపు దుర్గాప్రసాద్, బిజెపి మండల నాయకులు రెడ్డి రామణేశ్వర్, అబ్బిరెడ్డి శివన్నారాయణ,అనుకల రాంబాబు, నల్లె ప్రసన్నకుమార్, పి అన్నవరం, తుమ్మలపల్లి గోవిందు, యళ్ల పండు, నక్క బ్రహ్మాజీ మరియు కూటమి నాయకులు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి మహోపకారం భగవద్గీత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మానవ జాతిపై వెలుగులు చిమ్మడానికి ఉదయించిన భగవద్గీత మానవాళికి మహోపకారం చేస్తోందని జ్ఞాన సరస్వతి పీఠం వ్యవస్థాపకులు తోట సుబ్బారావు అన్నారు. భగవద్గీత పుట్టిన దినం సందర్భంగా గీతా జయంతి పునస్కరించుకుని గోదావరి ఆశ్రమం ఆధ్వర్యంలో సరస్వతి ఘాట్లో సోమవారం గీతా జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత పఠనం పై మైసూర్ దత్తపీఠం స్వామీజీ గణపతి సచ్చిదానంద ఆధ్వర్యంలో బంగారు పతకాన్ని గెలుచుకున్న ప్రయాగ రమాదేవికి గీతా పురస్కారాన్ని ఈ సందర్భంగా అందించారు. ఆశ్రమం వ్యవస్థాపకులు మాదిరా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరే శ్రీనివాస నాయకురాలు మంచిరాజు హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏది తెలిస్తే మానవాళికి మరేదీ, తెలియవలసిన అవసరం లేదో, అదే భగవద్గీత అని,ఏ గ్రంధానికి లేని జయంతి భగవద్గీతకు జరుగుతుందని, పలువురు వక్తలు తెలిపారు. భారత వికాస్ పరిషత్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎస్ కృష్ణారావు, ఆంధ్ర కేసరి యువజన సమితి సభ్యులు దూర్వాసుల సత్యనారాయణ, రఘుపాత్రుని సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిఎస్ఈఎ)జిల్లా నూతన కమిటీ ఎన్నికలు ఎన్నికల అధికారి రౌతు రామకృష్ణ, ఉప ఎన్నికల అధికారిణి రమాబాయి ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యకుడిగా తాళ్ళపూడి మండల సర్వేయరు(ఎం.ఎస్) పి.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ సర్వేయరు కె.వి.వి.రవికాంత్, కార్యదర్శిగా కాతేరు-3 (వి.ఎస్.)ఎస్.సత్యనారాయణ, ఉప కార్యదర్శిగా వెదురుపాక విలేజ్ సర్వేయరు (వి.ఎస్)వై.గంగరాజు, కోశాధికారిగా దోబచర్ల-1 వి.ఎస్.జి.వెంకటేష్ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా నాగేంద్ర, చరణ్, షాజహాన్, రత్నాచారి, రాజ్ కుమార్, సత్య మణికంఠ ఎన్నికయ్యారు. సంఘ శ్రేయస్సుకు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని, సభ్యుల ఉన్నతికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో రాజమండ్రి డివిజన్, కొవ్వూరు డివిజన్ కార్యవర్గ సభ్యులు, సర్వేయర్లు పాల్గొన్నారు. ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ ఉత్సవం..



**-నగర వీధుల్లో స్వామివారి ఊరేగింపు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మరో శ్రీరంగంగా పేరుగాంచిన రాజమండ్రి నగరంలో సోమవారం శ్రీ రంగనాథ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జ్యోతిష్య వాచస్పతి తాడి కోదండరామ్, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక గంటాలమ్మ గుడి వీధిలోని సీతమ్మ సందు నుంచి ప్రారంభమైంది. అక్కడి నుంచి జెండా పంజారోడ్డు, కోటగుమ్మం సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా వంకాయలవారి వీధీ లోని అష్టలక్ష్మి ఆలయంలో వేంచేసివున్న శ్రీరంగనాథస్వామి క్షేత్రానికి చేరుకుంది. ఊరేగింపులో వేలాదిగా పాల్గొన్న భక్తులు దారిపొడవునా జై రంగనాథ, జైజై రంగనాథ అని స్వామి నామ స్మరణ చేశారు. ఊరేగింపులో కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జ్యోతిష్య వాచస్పతి తాడి కోదండరామ్ మాట్లాడుతూ రాజమండ్రి శ్రీరంగంగా పేరుగాంచిన ఈ ఆలయంలోని శ్రీరంగనాథుని దర్శించుకునే భక్తులకు అతి శ్రీఘ్రకాలములో శ్రీరంగం క్షేత్ర దర్శనం జరుగుతుందని, ఇది ఎంతోమంది భక్తులు చెప్పిన మాట అని పేర్కొన్నారు. జై రంగనాథ, జైజై రంగనాథ అని స్వామి నామస్మరణ చేస్తే గతజన్మ పాపాల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. శ్రీ రంగనాథ ఉత్సవం జ్యోతిష్య ఆచార్య తాడి కేదారనాథ్ పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

## మార్గ నిర్దేశకుడు చల్లా శంకర్రావు..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** యువతను చైతన్య పరుస్తూ, రాజకీయ సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి పాటు పడుతున్న గాడ్ ఫాదర్ చల్లా శంకర్రావు అని సామాజిక సేవకుడు, ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీనివాసు కొనియాడారు. ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు పుట్టిన రోజు పురస్కరించుకుని స్తానిక పుష్కర ఘాట్లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పడాల శ్రీనివాసు మాట్లాడుతూ తాను బ్యాంక్ డైరెక్టర్ గా భారీ మెజారిటీతో గెలిచినా ఎటువంటి అవగాహన లేని నన్ను దిశ నిర్దేశం చేస్తూ బ్యాంక్ అభివృద్ధి లో భాగస్వామ్యం చేయడం కృతజ్ఞుడనన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంకుకు చైర్మన్ గా పాలక పగ్గాలు చేపట్టి బ్యాంకును అభివృద్ధి పదం లో నడిపిస్తూ ఖాతాదారుల్లో భరోసా నింపారని అన్నారు. నిస్వార్థంగా నిజాయితీగా సేవలు అందిస్తూ సమాజ సేవలో ముందున్న చల్ల శంకర్రావు తనకి ఆదర్శమన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు చేసుకోవాలని సందర్భంగా భగవంతుని ప్రార్థించారు. అన్నదాన కార్యక్రమంలో పాలూరు శ్రీనివాసరావు, దేశినీడి రాంబాబు, పడాల యశోద కృష్ణ, లావణ్య, లక్ష్మి , అప్పారావు, కుసుమ, వేద, పద్మ, కేతా ప్రసాద్, పెద్దింటి సాయి తదితరులు పాల్గొన్నారు.

### ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్

## ఆత్మీయ సమ్మేళనం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం ల్యాబ్స్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం రాజమండ్రి చెరుకూరి వారి తోటలో జరిగింది. అధ్యక్షులు కొక్కిరి శ్రీ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ల్యాబ్ టెక్నీషియన్స్ ప్రాధాన్యత చాలా ప్రముఖమైనది అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు మా కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్య అతిథులుగా రౌతు సూర్యప్రకాశ్ రావు, జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర అధ్యక్షులు వి ఎన్ డి ఎస్ ఎస్ మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పరిసర ప్రాంతాల నుంచి సుమారు 800 మంది ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

### రాపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

## నూతన చైర్మన్‌గా నాగారపు ఏకగ్రీవ ఎన్నిక



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రాపాక గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా నాగారపు సత్యనారాయణ మూర్తి,డైరెక్టర్లుగా ముత్యాల గోవిందరాజు, సింహాద్రి వీరభాస్కర్‌లు రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్గా ఎన్నికైన సత్యనారాయణ మూర్తి జనసేన పార్టీ ఎమ్మెల్యే బలరామకృష్ణ ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఈ చిన్న కష్టం వచ్చినా సహకార పరపతి సంఘం తరఫున అండగా నిలబడతానని అన్నారు. రైతులకు అండగా నిలబడి వ్యవసాయ అధికారుల సహకారంతో పంటల అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. రైతే దేశానికి వెన్నెముకని రైతు బాగుంటేనే అందరూ బాగుండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వర రావు,సీతానగరం మండల కన్వీనర్ కారిచర్ల విజయశంకర్, గుర్రాల చలాం,నా సేనా కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,కాంద్రు శేఖర్, వలవల రాజా,ఎంపీటీసీ సత్తిబాబు,ముత్యాల మహేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసమే కూటమి ప్రభుత్వం

**నులుకుర్తి వెంకటేశ్వరరావు**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు ప్రజల కోసమే కష్టపడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసమే పాటు పడుతుందని టీడీపీ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే పింఛను పంపించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన మండలకేంద్రం కరప, పేపకాయలపాలెం గ్రామాల్లో టీడీపీ సీనియర్ నాయకులు దేవు వెంకటేశ్వరరావుతో కలిసి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం ఒక ప్రధాన సంక్షేమ పథకంగా నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను ప్రతినెల లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పేపకాయల లక్ష్మి, దమ్ము నూకరాజు, యానాల వెంకటలక్ష్మి, సైనవరపు సరోజిని, లక మన బాబురావు, వీరవల్లి మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు రేపు జరుగనున్నాయి. ఉపాధ్యాయుల్లో దేహ ధారుఢ్యం, ఆరోగ్యం, ఒత్తిడిని, మానసిక ప్రశాంతత నిర్వహణను ప్రోత్సాహించడం, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలను, మానసిక ఉల్లాసానికి వినోదాత్మకతను పెంపొందించడం, వేదిక క్రీడా ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించడం, అన్ని వర్గాల ఉపాధ్యాయుల మధ్య ఐక్యత, సౌహార్దాన్ని బలోపేతం చేయడం, క్రీడల్లో చురుకుగా పాల్గొనే దృష్టాంతాన్ని స్థాపించడం ద్వారా విద్యార్థులను ప్రేరేపించడం ఈ ఆటల పోటీల నిర్వహణ ముఖ్య లక్ష్యం. ప్రతీ మండలంలోని ఉపాధ్యాయులు అందరకూ మంగళవారం ఉదయం 9 గంటల నుండి సా 5 గంటల వరకూ ఈ ఆటల పోటీలను నిర్వహిస్తారు. ఉదయం పూట ఉపాధ్యాయినిలకు త్రోబాల్ ఆటల పోటీలు, మధ్యాహ్నం పూట పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ ఆటల పోటీలను నిర్వహిస్తారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఉపాధ్యాయులకు కత్తిపూడిలోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు అందరూ ఈ పోటీల్లో పాల్గొన వచ్చని, ఉదయం ఉపాధ్యాయినిలకు త్రో బాల్ ఆటల పోటీలను ప్రారంభించే 9 గంటల లోపున క్రీడా ప్రాంగణానికి హాజరు కావాలని శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## పెదమల్లాపురం కేంద్రంగా కొత్త ఐటీడీఏ ఏర్పాటుకు సానుకూలత...!?



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని శంఖవరం మండలంలోని పెదమల్లాపురం కేంద్రంగా కొత్త సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ-ఐటీడీఏ) ఏర్పాటు ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి తనకు లిఖిత పూర్వక సమాధానం శుక్రవారం అందిందని ఆయన శనివారం మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని గిరిజన గ్రామాలతో, తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలోని గిరిజన గ్రామాలతో కొత్త ఐటీడీఏ ఏర్పాటు కోసం స్థానిక గిరిజన ప్రజలు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రెండు నియోజకవర్గాల్లోని ఐదు మండలాలకు విస్తరించి ఉన్న 59 గిరిజన గ్రామాల్లో 18,440 మందికి పైగా గిరిజనులు ఉన్నారు, ఇవి ఇప్పుడు రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో ఉన్నాయి. కానీ పునర్వ్యవస్థీకరణ తర్వాత సంక్లిష్టంగా మారింది. అక్టోబర్‌లో కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి జోయెల్ ఓరామ్‌ను తాను స్వయంగా కలిశానని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కోసం గిరిజన ప్రజలు చేస్తున్న ఆందోళనను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళానని ఎంపీ అన్నారు. ప్రత్యేక ఐటీడీఏ ఆవశ్యకతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రికి, సంబంధిత అధికారులకు లేఖ రాశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, కొత్త ఐటీడీఏ ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కొత్త ఐటీడీఏ ఏర్పాటుపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు లేఖలు రాసినట్లు ఎంపీ తెలిపారు. పెదమల్లపురం కేంద్రంగా కొత్త ఐటీడీఏ ఏర్పాటు వల్ల గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గిరిజనుడికి చేరుతాయని ఆయన అన్నారు. అవసరమైతే ఈ విషయమై రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని తాను లేవనెత్తుతానని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు సురేంద్రకు ఆహ్వానం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో గౌరీదేవి సంఘం అధ్వర్యంలో 10 న నిర్వహించనున్న గౌరీమాత మహోత్సవానికి ముఖ్య అతిధిగా హజరు కావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్రను సాదరంగా ఆహ్వానించారు. గవర సంఘం పెద్దలు కోడెల శివన్నారాయణ, శరకణం రాంబాబు, భీశెట్టి సత్తిబాబు, ఆడారి అప్పన్న, శరకణం ఈశ్వరుడు, పెంటకోట సత్తిబాబు, బుద్ధ ఈశ్వరరావు, మళ్ల ప్రసాద్ తీర్మానం మేరకు పెద్దనాపల్లి యువజన సంఘం సభ్యులు అనకాపల్లిలోని సురేంద్ర స్వగృహంలో ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర తన సమ్మతిని తెలిపారు. పెద్దనాపల్లిలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ ఉన్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే డిసెంబర్ 10 న జరిగే గౌరీమాత మహోత్సవానికి విధిగా హజరు అవుతానని సురేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనాపల్లి గౌరీదేవి సంఘ ప్రతినిధులు వేగి వీర ప్రభాకర్, వేగి నగేష్, పెంటకోట శ్రీను, మళ్ల మురళి, పొలమరశెట్టి తేజ, పొలమరశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ కమిషనర్‌కు అభినందనలు




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం నాడు కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది. కాకినాడ నగరంలో నిరుపేదలు జీవించే ప్రాంతాల్లో కాలనీలలోనూ మౌలిక సదుపాయాలు కలగజేయాలని ఆ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డోకుబుర్ర భద్రం మాస్టర్, సాపేసుధాకర్, షేక్ హుస్సేన్, సిద్ధాంతపు రాజు, నందికి వీరబాబు, మాచగిరి రాంబాబు, అమలదాస్ నూకరాజు, ఆవుపాటి ఉమా శంకర్, చేబ్రోలు రాఘవులు, బోనగిరి బాలభద్రరావు, శివ, సంతోష్, రాజు, వినయ్, మొదలగు వారు పాల్గొని కమిషనర్‌కి అభినందనలు తెలియజేశారు





# ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవాలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్టి మహోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. సోమవారం స్వామి వారి షష్టి మహోత్సవాలు ముగింపు సందర్భంగా మేళతాళాలతో స్వామి అమ్మవార్లను పురవీధుల్లో రథంపై ఊరేగిస్తూ, గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాళ్ళకూరి సుబ్రహ్మణ్యశర్మ, ఆలయ కమిటీసభ్యులు నీరుకొండ బాబ్జి, బదిరెడ్డి దొర, కోలా వీరేష్, కేతినేడి అశోక్, జాజుల గణేష్, త్రిమూర్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ 36వ జాతర మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం మధురపూడిలో కొలువైయున్న మాతృశ్రీ కనకదుర్గ అమ్మవారి 36వ జాతర మహోత్సవ గోడపత్రికను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం రాజమహేంద్రవరంలోని తన స్వగృహంలో కనకదుర్గమ్మ అమ్మవారి జాతర గోడపత్రికను బత్తుల దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. డిసెంబర్ 7వ తేదీన కనకదుర్గమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నామని ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. బత్తుల దంపతులకు జాతర మహోత్సవ ఆహ్వానపత్రిక ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. యావన్మంది భక్తులు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీసభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, ఆలయ కమిటీసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీతానగరంలో మొదటి క్రిస్మస్ వేడుక



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలో రఘుదేవపురం హెబ్రోను ప్రార్ధన మందిరంలో మొదటి క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ప్రార్థనా మందిరం సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకూ పలుకార్యక్రమాలు, సామూహిక ప్రార్ధనలు చేపట్టారు. ప్రత్యేక ప్రార్ధనలతో రోజుని ప్రారంభించామని అన్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన కేటిసి సంస్థ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రంగురంగుల విద్యుద్దీపాలతో చర్చి ప్రాకారాలను ముస్తాబు చేశారు. చిన్నపిల్లలను ఆహ్లాదపరిచేలా చర్చి ఆవరణ ప్రాంతాన్ని ఏర్పాటు చేశారు. క్రీస్తుఆరాధనలు, పాటలు,దేవుని వాక్యాల ఆలాపనలతో ఈ ప్రార్ధనా మందిరం మార్మోగింది.ఏసుక్రీస్తు బోధనలు ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని డాక్టర్ రెవరెండ్ కె జయరాజు అన్నారు.యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ - వన్ అధ్యక్షుడు డాక్టర్ రెవరెండ్ బిషప్ కొడమంచిలి ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రేమ, సహనం,త్యాగం,దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని స్మరిస్తూ మండల ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దైవజనుడు గెడ్డం రత్నం ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి సంబరాలు నిర్వహించారమని అన్నారు. డిసెంబర్ నెల అంతా జరిగే క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల కంఠస్థ వాక్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకుల కోసం,ప్రజల కొరకు,రైతుల కొరకు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో అందరూ తులతూగాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో యు సి ఎఫ్ వన్ ఉపాధ్యక్షుడు దారా జోసఫ్,జనరల్ సెక్రెటరీ ఫాదర్ రెవరెండ్ ఏడిద జాషువా,జాయింట్ సెక్రెటరీ బ్రదర్ కొల్లి రాజేష్ కుమార్,ట్రెజరర్ రెవరెండ్ మెరుపో సామ్యూల్ కరుణాకర్,గౌరవ సలహాదారులు దాసరి నాగమ్రాజు,రెవరెండ్ బొలిపే రవికుమార్, వంగూరి ఐజక్, కొడమంచిలి ప్రసాద్ బాబు, పెనుగుల రమణ, దారా కృపమ్మ, నూతలపాటి లలిత, మల్లినీడి రాణి, కొడమంచిలి విజయ్, ఆయా గ్రామాల సంఘాల విశ్వాసులు, మండల వ్యాప్తంగా ఉన్న దైవజనులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలో నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న 15 మందికి అతి తక్కువ రోజుల్లోనే కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్లను మంజూరు చేసిందని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ బొబ్బిల్లంక - టు గ్రామానికి చెందిన ఒకరికి, చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన ముగ్గురికి, ఉండేశ్వరం గ్రామానికి చెందిన ఒకరికి, కాటవరం గ్రామానికి చెందిన ఒకరికి, కూనవరం గ్రామానికి చెందిన ఒకరికి, రఘుదేవపురం గ్రామానికి చెందిన ఒకరికి, రాపాక గ్రామానికి చెందిన ఒకరికి,నల్గొండ గ్రామానికి చెందిన ఒకరికి, సీతానగరం గ్రామానికి చెందిన ఇద్దరికీ,సింగవరం గ్రామానికి చెందిన ఒకరికి, వంగలపూడి గ్రామానికి చెందిన ఇద్దరికీ నూతన పెన్షన్ల లను మండల అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేయడం జరిగిందని బత్తుల అన్నారు. ఏ అవ్వకు, ఏ తాతకు, ఏ అక్కకు, ఏ చెల్లికి, ఏ అన్నకు, ఏ తమ్ముడికి ఏ చిన్న కష్టం వచ్చినా రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే బలరామకృష్ణ మీకు అండగా ఉంటాడని ప్రజలు ఎన్నడూ మరువ కూడదని ఈ సందర్భంగా బలరాముడు గుర్తు చేశారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని అంకితభావం,నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, సీతానగరం మండల కన్వీనర్ కారిచర్ల విజయశంకర్, గుర్రాల చలాం,నా సేనా కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, ఎంపీడీవో ఎం భారతి, రఘుదేవపురం గ్రామ సొసైటీ చైర్మన్ కవల గంగారావు, కాండ్రు శేఖర్, మట్ట కాపు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధుల సమక్షంలో నాగ దుర్గప్రసాద్ పుట్టినరోజు సేవలు

**- మానవీయ ఐక్య సేవ అసోసియేషన్ ఆశ్రమంలో పళ్ళు భోజన సమర్పణ**

**- నిరాశ్రయులైన అనాథలకు వృద్ధులకు తమ వంతు సహాయం చేయండి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజమహేంద్రవరం మానవ ఐక్యసేవ అసోసియేషన్ ఆశ్రమంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ స్టీల్ ప్లాంట్ నందు సీనియర్ టెక్నీషియన్ గా పని చేస్తున్న భవిరి సాయి కనక నాగ దుర్గప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహాయంతో వృద్ధులకు భోజనాలు, పళ్ళు సమర్పణ చేయడం జరిగింది. సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ ఆర్థిక సహాయం చేసినటువంటి దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ప్రతి ఒక్కరు తన యొక్క మానవత్వాన్ని చాటుకుంటూ నిరాశ్రయులైన అనాథలకు వృద్ధులకు తమ వంతు సహాయం చేయాలని వృద్ధాప్యంలో అయిన వారిని తల్లితండ్రులను విడనాడటం సరికాదని ప్రతి ఒక్కరు వృద్ధాప్యంలోకి వచ్చిన తమ తల్లిదండ్రులను బాధ్యతతో ప్రేమతో చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్, ఆశ్రమ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిని ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్యం..

**పరీక్ష ద్వారా రక్షణ.. ఎయిడ్స్ ఉన్న వారి పట్ల వివక్షకు తావులేదు**

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహణ : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఏడాది డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలోని వై-జంక్షన్ వద్ద సోమవారం ఉదయం అవగాహన ర్యాలీని కలెక్టర్, డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి తదుతరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ బెలూన్లను ఎగరవేయడం, ర్యాలీ నిర్వహించడం, అవగాహనా సదస్సు ద్వారా ఎయిడ్స్‌పై చైతన్యం పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తొలుత ర్యాలీ వై-జంక్షన్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు కొనసాగింది, అనంతరం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవానికి సంబంధించిన అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి టెస్టింగ్ సంఖ్యను గణనీయంగా పెంచామని, తొలిదశలోనే పరీక్షలు చేయించుకుంటే వైరస్ వ్యాప్తిని నివారించడం పూర్తిగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తిస్తే సమయాను కూలంగా మంచి వైద్యం అందించి, సాధారణ జీవితం గడపగలరని చెప్పారు. పరీక్ష చేయించుకోవడంపై ఇంకా కొంతమంది సంకోచం, భయం వ్యక్తం చేస్తున్నారని, ఇది వారికి భవిష్యత్తులో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హెచ్ఐవి టెస్టులు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల నుంచి శిశువులకు వ్యాధి సోకకుండా నిరోధించడంలో గణనీయమైన పురోగతి సాధించామని, పాజిటివ్ శిశువుల కేసులు తగ్గుముఖం పట్టాయని వివరించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితుల పట్ల సమాజంలో ఎట్టి వివక్షా చూపకూడదని, వారితో ఆప్యాయత, గౌరవంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికారిణి సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం తరఫున పలు అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో నేర ప్రవృత్తిని తల్లిదండ్రులు ముందుగానే గుర్తించి, వారిని సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. జువెనైల్ హోమ్స్‌లో ఎక్కువ మంది సింగిల్ పేరెంట్ చిల్డ్రన్ ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పిల్లలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి ముఖ్య విషయాలు తెలియజేయడం ద్వారా వారిని రక్షించగలమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ముందు గొడవలు చేయకుండా జాగ్రత్త పడాలని, అలాంటి వాతావరణం పిల్లల మనోభావాలపై ప్రభావం చూపుతుందని సూచించారు. ప్రజలంతా ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా లేప్రసి అధికారి & డీఎల్ఏటీవో డాక్టర్ ఎన్.వసుంధర, దిశ సంస్థ క్లస్టర్ మేనేజర్ ఆదిలింగం, ప్రిన్సిపాల్ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కారి అమ్మాజీ
# పదవీ విరమణ మహోత్సవం

**- ఆమె సేవలు అందరికీ ఆదర్శనీయం..**

**- ఇంటర్ విద్యా అధికారిణి ఐ.శారద**





**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ మరియు కాకినాడ జిల్లా ఇంటర్ విద్యా అధికారిణి ఐ.శారద అధ్యక్షతన కళాశాల అటెండర్ "కారి అమ్మాజీ"పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు కాకినాడ జిల్లా ఇంటర్ విద్యా అధికారిణి ఐ.శారద మాట్లాడుతూ అమ్మాజీ 30 సంవత్సరాలు అటెండర్‌గా విద్యాలయాలకు విశేషమైన సేవలు అందించిందని, ఆమె సేవలు అందరికీ ఆదర్శనీయం అన్నారు. కాలేజీల సేవలకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సేవా మూర్తి అని పేర్కొన్నారు. అమ్మాజీ తన భర్త మరణం అనంతరం సెప్టెంబరు4, 1995లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అమలాపురంలో అటెండర్ గా ఉద్యోగ జీవితానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆతరువాత రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోనూ అటెండర్‌గా పని చేసి 2021లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ధవళేశ్వరం వచ్చిందన్నారు.ఇలా 30సంవత్సరాలు ఎంతో నిబద్ధత క్రమశిక్షణతో విరామం మేరగని సేవలు అందించిన అమ్మాజీ ధీరురాలు అని కొనియాడారు.ఆమె సేవలు అభినందనీయం అన్నారు.ఆయా కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్ళు,అధ్యాపకులు అమ్మాజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు సూర్యనారాయణ రెడ్డి, పి.త్రినాథ రాజా,అకుమర్తి వెంకట రమణ,ఆర్జేడీ ఆఫీసు సిబ్బంది, డీవీఈఓ ఆఫీసు సిబ్బంది మరియు అధ్యాపకులు ఎస్ కె.అల్లిముద్దీన్, వి ఎస్.శేఖర్ బాబు, కె.వెంకట రావు, డి.భాస్కర రావు, కె.పెద్దబ్బులు, వై.శివ కుమారి,సి.శాంతి సుధ, పి.సూర్య,రామాంజనేయరావు, ఉమాశంకర్ మరియు బంధు మిత్రులు, శ్రేయోభిలాషకులు పాల్గొన్నారు.

## ప్రేక్షకులను ఆకట్టుకున్న
# "స్వర రమణీయం"

**ఇళయరాజా పాటలకు చూపరులు కేరింతలు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ గాయకులు మాజీ కార్పొరేటర్ ఎ.వి రమణ ఆధ్వర్యంలో 29,30 తేదీల్లో "స్వర రమణీయం"సంగీత విభావరిని సుబ్రహ్మణ్యంలో విక్రమహాల నందు ప్రేక్షకుల నడుమ అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 29వ మొదటి రోజు గాయకుడు చందన మోహన్ చలం రచించిన పాటలు గాయకులు రామకృష్ణ గీతాలు ఆలపించారు. రెండో రోజు మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా అనేక సినిమాల లోంచి పాటలకు సంగీతం సమకూర్చిన నాటి మధుర పాటలను మాజీ కార్పొరేటర్ ఏ.వి రమణ, పరస శ్రీనివాస్, మల్లాది శ్రీరామ్, గోపన్న, గోపీచంద్, రఘు, సత్యప్రసాద్, బాలు, సత్యనారాయణ, ఎం భూలక్ష్మి, బోడపాటి శ్రీనివాస్, సుభాష్, జనని, ప్రియాంక, నిర్మల, తదితర గాయకులు సుమధురంగా ఆలపించారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**బధిరుల మధ్య చల్లా జన్మదిన వేడుకలు - నూకల శ్రీనివాసు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**ప్రియదర్శిని ఆశ్రమానికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ది. ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకర్రావు పిలుపునిచ్చారు. టీడీపీ లీగల్ సెల్ నగర ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసు ఆధ్వర్యంలో సోమవారం ప్రియదర్శిని చెవిటి, మూగ ఆశ్రమ పాఠశాలలో చల్లా శంకర్రావు జన్మదిన వేడుకలు జరిగాయి. బదిరులకు ఉదయం నూకల శ్రీనివాస్ ఆయన మిత్రబృందం అల్పాహారం, విద్యార్థులందరికీ వాటర్ బాటిళ్లు ఏర్పాటు చేయగా చల్లా శంకర్రావు,ప్రభావతి దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా శంకర్రావు మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నూకల శ్రీనివాసు ప్రియదర్శిని చెవిటి మూగ ఆశ్రమ పాఠశాలలో వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు సేవా కార్యక్రమాలు అంటే అమితమైన ఇష్టమని తాను ఎప్పుడూ ఈ ఆశ్రమ పాఠశాలను సందర్శించలేదన్నారు. గత 15 సంవత్సరాలుగా ఈ సంస్థ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. తప్పనిసరిగా ఈ సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శంకర్రావు హామీ ఇచ్చారు. నూకల శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను ఇష్టపడే శంకర్రావు జన్మదిన వేడుకలను బదిరుల మధ్య జరపాలని నిర్ణయించా మని,దానికి ఆయన చాలా సంతోషించారని తెలిపారు. నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బ్యాంకు చైర్మన్గా వారికి వచ్చే పారితోషకాన్ని సైతం పేద విద్యార్థుల చదువులకు ఆయన కేటాయిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యన్.ప్రేమ్ కుమార్, వెంకటేష్, కిరణ్, పవన్, యు.వి.గోపాలరెడ్డి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి జీవకారుణ్య సంఘం వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ

**క్రీస్తు జన్మ మాసోత్సవాల సందర్భంగా ఇండియా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఏపీ చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీస్తు దినజన్మ మాసోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీగౌతమి జీవ కారుణ్య సంఘంలో ఉన్న అనాథలకు, వృద్ధ మహిళలు, వితంతువులకు సంస్థ ఆవరణలో సోమవారం ఇండియా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఉభయ రాష్ట్రాల చైర్ పర్సన్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, క్రీస్తు దిన జన్మ మాసోత్సవాల ( క్రిస్మస్ పర్వదినాలు) సందర్భంగా డిసెంబర్ ఒకటో తేదీన పేదలకు, వృద్ధులకు, అనాథలకు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం ఆనవాయితీ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తాను సమస్యల్లో ఉన్న పేద ప్రజలు, మహిళల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ,బాధితులకు సహాయపడుతున్నట్లు తెలిపారు. ఏపీ హెచ్ఆర్ పిసిఐ వైస్ చైర్మన్ కిలాడి బేబీ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు, మహిళల హక్కులు పట్ల, రకరకాలుగా సమాజంలో అన్యాయానికి గురైన బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం చేస్తున్న తమ సంస్థ పైన, తమ పైన కొంతమంది దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. సంస్థ చైర్మన్ ఖండవల్లి లక్ష్మి సంస్థ పరంగా బాధిత మహిళలకు న్యాయం చేస్తూనే, మరోపక్క పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.శ్రీ గౌతమి జీవ కారుణ్య సంఘం సూపరిండెంట్ రాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీన తమ సంఘంలోని అనాథలకు, పేదలకు పత్రధాను అన్నదానం చేయడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన సురేష్, బత్తిన రాజు, బొడ్డపాటి నాగేశ్వరరావు, సత్యవతి, ఈవో తారకేశ్వర రావు, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచలయ్య హత్యకు కారకులైన వారిని శిక్షించాలి : ఎస్.ఎఫ్.ఐ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతున్న కె.పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్ ముఠా గుండాలను శిక్షించాలని ఆర్ట్స్ కళాశాల గెట్ బయట నిరసన కార్యక్రమం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు వై.భాస్కర్,ఎన్.రాజా మాట్లాడుతూ కె.పెంచలయ్య డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడు తున్నాడని, ప్రజలందరినీ డ్రగ్స్ డ్రగ్స్ కి వ్యతిరేకంగా చైతన్య పరుస్తున్నాడని, ఓర్చుకోలేని డ్రగ్స్ ముఠా హత్య చేశారని వెంటనే ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముఠా అరాచకాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. నిందితులను పట్టుకోవడానికి వెళ్లిన పోలీసుల పై దాడులకు తెగబడే స్థాయికి గంజాయి బ్యాచ్ వెళ్లిందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి పైన ఎస్ఎఫ్ ఐ, డి.వై.ఎఫ్.ఐ పోరాటం కొనసాగుతుందని, దాడులకు భయపడేది లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు టి. రాజేష్, ఎస్ఎఫ్ఎ నాయకులు జ్యోతి, సౌమ్య, లహరి, కార్తిక్, హేమంత్, చక్రి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా వాయిస్

# కోచ్ గంభీర్ వర్సెస్ విరాట్-రోహిత్..

## ప్రాక్టీస్‌పై తలెత్తిన విభేదాలు.. టీమిండియాలో సీరియస్ వాతావరణం







ఒకవైపు టీమిండియా సౌతాఫ్రికాపై తొలి వన్డే మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయం సాధించింది. కానీ మరోవైపు భారత జట్టులో వాతావరణం అస్సలు బాలేదనే వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. మాజీ కెప్టెన్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్, విభేదాలు ఉన్నాయని పలు నివేదికలు, సీనియర్ క్రీడా జర్నలిస్టులు పేర్కొంటున్నారు. ప్రాక్టీస్‌కు సంబంధించి ఈ ముగ్గురు దిగ్గజాల మధ్య వాగ్వాదం మొదలైందని, ఇది జట్టు వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని వార్తలు వస్తున్నాయి. టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో అసంతృప్తిగా ఉన్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ వివాదానికి కారణం ఏమిటంటే.. రాంచీ వన్డేకు ముందు కోహ్లీ, రోహిత్ జట్టుతో కాకుండా విడిగా ప్రాక్టీస్ చేయాలని కోరారట. ఈ విషయం గౌతమ్ గంభీర్‌కు తెలియగానే, "వాళ్లు నా దగ్గరకు వచ్చి మాట్లాడమనండి" అని అన్నట్లు సీనియర్ క్రీడా విలేఖరులు పేర్కొన్నారు. ఒకవేళ ఈ సమాచారం నిజమైతే.. ఇది టీమ్ వాతావరణానికి ఏ మాత్రం మంచిది కాదు. రాంచీ వన్డేలో కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత, గంభీర్ వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఈ ముగ్గురి మధ్య ఏదో సరిగా లేదని అభిమానులు సోషల్ మీడియాలో ఊహించుకోవడం మొదలుపెట్టారు. టీమిండియా రాంచీ వన్డే గెలిచిన తర్వాత హోటల్‌లో చోటు చేసుకున్న సంఘటనలు ఈ విభేదాలకు మరింత బలాన్ని చేకూర్చాయి. జట్టులోని ఆటగాళ్లు అందరూ కలిసి విజయాన్ని కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటుండగా, విరాట్ కోహ్లీ మాత్రం ఆ వేడుకలో పాల్గొనకుండా నేరుగా తన రూమ్‌కు వెళ్లిపోయాడట. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ చాలా సేపు సీరియస్ మూడ్‌లో మాట్లాడుకోవడం కనిపించింది. వీరిద్దరి మధ్య అంతా సవ్యంగా లేదనేలా వారి హావభావాలు ఉన్నాయని అక్కడి వర్గాలు చెబుతున్నాయి. ఈ సంఘటనలు జట్టులో అంతర్గతంగా ఏదో సమస్య నడుస్తోందని స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం భారత జట్టు రాంచీ నుంచి రాయ్‌పూర్‌కు చేరుకుంది. ఇక్కడ డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండవ వన్డే మ్యాచ్ జరగనుంది. భారత జట్టు వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది, తొలి మ్యాచ్‌లో రోహిత్ (57), విరాట్ (135), కేఎల్ రాహుల్ (60) అద్భుత ప్రదర్శన చేశారు. ఆటగాళ్లు మైదానంలో బాగా ఆడుతున్నప్పటికీ, ఈ విభేదాల వార్తల్లో నిజమెంత ఉందో తెలియకపోయినా, ఇలాంటి ఉద్రిక్త వాతావరణం జట్టులోని ఇతర ఆటగాళ్ల ప్రదర్శనపై, మొత్తం టీమ్ పై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ఈ సమస్యను టీమ్ మేనేజ్‌మెంట్ ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిది.

# టీమిండియాకు బ్రేకింగ్ న్యూస్..

## హార్దిక్ పాండ్యాకు గుడ్ న్యూస్.. సౌతాఫ్రికా టీ20 సిరీస్‌కు క్లియరెన్స్ వచ్చేసింది




టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అభిమానులకు, జట్టు యాజమాన్యానికి ఒక శుభవార్త అందింది. గాయం కారణంగా గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్న పాండ్యా, ఇప్పుడు టీ20 ఇంటర్నేషనల్స్‌లో బౌలింగ్ చేయడానికి ఫిట్‌నెస్‌ను సాధించినట్లు బీసీసీఐ ధృవీకరించింది. నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటెన్సివ్ రిహాబిలిటేషన్ పూర్తి చేసిన తర్వాత, సౌతాఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్‌కు ముందు అతని రీఎంట్రీపై క్లియరెన్స్ లభించింది. ఆసియా కప్ 2025 సెమీ-ఫైనల్‌లో గాయపడిన హార్దిక్, ఈ అనుమతితో జట్టుకు తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన రిహాబిలిటేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. పీటీఐ నివేదిక ప్రకారం, అక్టోబర్ 21 నుంచి నవంబర్ 30 వరకు హార్దిక్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిటర్న్ టు ప్లే ప్రోటోకాల్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో పాండ్యాకు ఎడమ తొడ కండరంలో గాయం కావడంతో అతను ఆస్ట్రేలియా సిరీస్, ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో, అతన్ని టీ20 మ్యాచ్‌లలో బౌలింగ్ చేయడానికి ఫిట్‌గా ప్రకటించారు. ఇది సౌతాఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్‌కు ముందు టీమ్ ఇండియాకు చాలా పెద్ద సానుకూల అంశం. టీ20లలో బౌలింగ్ చేయడానికి హార్దిక్‌కు అనుమతి లభించినప్పటికీ, అతని వర్క్‌లోడ్‌ను పూర్తిగా పరీక్షించడానికి, అతన్ని నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు పంపకుండా ముందుగా దేశవాళీ క్రికెట్‌లో ఆడించాలని బీసీసీఐ నిర్ణయించింది. రీఎంట్రీ వేదికగా సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీని ఎంచుకున్నారు. హార్దిక్ తన సొంత జట్టు బరోడా తరఫున ఆడనున్నాడు. అతను డిసెంబర్ 2న పంజాబ్‌తో, డిసెంబర్ 4న గుజరాత్‌తో మ్యాచ్‌లు ఆడవచ్చు. ఈ రెండు మ్యాచ్‌లలో వరుసగా బౌలింగ్ చేసిన తర్వాత అతని శరీరం ఎలా స్పందిస్తుందో నిశితంగా పర్యవేక్షించడం బీసీసీఐ లక్ష్యం. హార్దిక్ పాండ్యాను ఇకపై టీ20 ఫార్మాట్‌లో మాత్రమే జాగ్రత్తగా నిర్వహించాలని బీసీసీఐ గతంలోనే సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అతని దేశవాళీ టోర్నమెంట్ ప్రదర్శనను నిశితంగా పరిశీలించి, జట్టు యాజమాన్యం, సెలెక్టర్లకు ఫీడ్‌బ్యాక్ ఇచ్చే బాధ్యతను నేషనల్ సెలక్షన్ కమిటీ సభ్యుడు ప్రజ్ఞాన్ ఓజాకు అప్పగించారు. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లో కూడా కీలకమైన పాత్ర పోషించే హార్దిక్‌ను, ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచ కప్ లో కీలక ఆటగాడిగా మేనేజ్‌మెంట్ చూస్తోంది. కాబట్టి సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో అతని ప్రదర్శన అత్యంత ముఖ్యమైనది.

సినీ వాయిస్ CINEMA

# అంచనాలకు మించి 'అఖండ 2'..




## హైప్‌తో చచ్చిపోతే ఎవర సార్ గ్యారెంటీ?

ఈ వారం రిలీజ్ కాబోతున్న అఖండ 2 సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న అంచనాలు అన్నీ ఇన్నీ కావు. నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా అఖండ 2 నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట తాజాగా విషయాలను పంచుకున్నారు. 'అఖండ 2' ప్రాజెక్టు మొదలవ్వడానికి ప్రధాన కారణం 'లెజెండ్' సినిమా అని తెలిపారు. 2014 ఎన్నికల ముందు వచ్చి ఘన విజయం సాధించిన 'లెజెండ్' కాంబినేషన్‌లో, మళ్లీ ఈ ఎన్నికల ముందు ఒక కథ చేయాలనుకున్నామని, అయితే ఎన్నికల తేదీపై సరైన స్పష్టత లేకపోవడంతో ఆ కథను తాత్కాలికంగా పక్కనపెట్టి, ఈ బిగ్ స్పాన్ ఉన్న 'అఖండ 2' కథను ముందుకు తీసుకెళ్లామని వివరించారు. బాలయ్య బాబు, బోయపాటి గారిది హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ కావడం, బాలయ్య గారిలో ఇప్పటికీ తగ్గని ఎనర్జీ, మరింత పెరగడం తమకు చాలా ఎక్సైటింగ్‌గా ఉందని నిర్మాతలు తెలియజేశారు. ఈ సినిమా షూటింగ్‌లో ఎదురైన సవాళ్లను గురించి మాట్లాడుతూ, అత్యంత కీలకమైన సన్నివేశాలను కుంభమేళాలో షూట్ చేయడానికి చాలా కష్టపడ్డామని, అయితే అదృష్టవశాత్తూ డ్రోన్ సహా అన్ని పర్మిషన్లు లభించాయని తెలిపారు. బోయపాటి శ్రీను అహర్నిశలు కష్టపడి ఆ సన్నివేశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని, సినిమాలో కనిపించేవి అన్నీ స్టాక్ షాట్స్ కాకుండా ప్రత్యేకంగా తీసినవే అని స్పష్టం చేశారు. అలాగే, క్లైమాక్స్‌ను కాశ్మీర్‌లో కాకుండా జార్జియాలో మైనస్ డిగ్రీల చలిలో చిత్రీకరించామని, అక్కడ తామంతా స్వెటర్లు వేసుకున్నప్పటికీ, బాలయ్య గారు అఘోర గెటప్‌లో స్లీవ్ లెస్ దుస్తుల్లో యాక్షన్ చేయడం ఆయనకే సాధ్యమని, మరొకరు చేయలేరని కొనియాడారు. సినిమా అంతా సనాతన ధర్మం, నమ్మకం, భక్తి చుట్టూ తిరుగుతుందని, ఇది మా సినిమా యుఎస్‌పి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారికి కంటెంట్ చూపించగా, ఆయన చాలా బాగుందని అభినందించడం విశేషమన్నారు. విడుదల వివరాల గురించి మాట్లాడుతూ, డిసెంబర్ 5, 2025న సినిమాను 2డి మరియు 3డి ఫార్మాట్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నామని తెలిపారు. ఈ సినిమాను త్రీడీలో చూడటం ఒక మంచి అనుభూతిని ఇస్తుందని సూచించారు. టికెట్ రేట్లు రీజనబుల్‌గా ఉంటాయని, అలాగే డిసెంబర్ 4 సాయంత్రం నుంచి ప్రీమియర్స్ వేసే ఆలోచనలో ఉన్నామని, అనుమతులు రాగానే తేదీలను ప్రకటిస్తామని చెప్పారు. ఈ సినిమాను మొదలు పెట్టినప్పుడే పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని భావించామని, ఇది అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాన్ ఇండియా కంటెంట్ అని ధీమా వ్యక్తం చేశారు. ఎం. తేజస్విని నందమూరి ప్రజెంటర్‌గా ఉండటం వెనుక, ఆమె ప్రమోషన్, ప్రొడక్షన్ విషయంలో చురుకుగా పాల్గొనాలనుకోవడం ఒక కారణంగా తెలిపారు. ఇంకా, తమన్ అందించిన సంగీతం, ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోరు నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతుందని, అలాగే వీఎఫ్‌ఎక్స్ వర్క్ కూడా అద్భుతంగా వచ్చిందని నిర్మాతలు తెలిపారు.

## మరో నాలుగు రోజుల్లో

# 'అవతార్' అడ్వాన్స్ బుకింగ్స్..




ప్రపంచ సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న అతిపెద్ద విజువల్ వండర్ 'అవతార్: ఫైర్ & ఆష్' విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ గ్లోబల్ ఫ్రాంచైజీ కోసం భారతదేశంలో మాస్ హైప్ నెలకొన్న తరుణంలో, అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ.. IMAX డిసెంబర్ 5 నుంచి దేశవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్‌ను ఓపెన్ చేయడానికి సిద్ధమవుతోంది. IMAX, డాల్బీ విజన్ స్క్రీన్లలో ఈ ఫస్ట్ డే ఫస్ట్ షోగా చూడాలని కోరుకునే ప్రేక్షకులకు ఇది నిజంగా గోల్డెన్ ఛాన్స్‌గా మారింది.

అవతార్‌ను అత్యుత్తమ రూపంలో, అద్భుతమైన అనుభవంతో ప్రెజెంట్ చేయడానికి IMAX ప్రత్యేక ప్లాన్‌తో ముందుకు వస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని IMAX థియేటర్లలో అవతార్-థీమ్‌తో డిజైన్ చేసిన బాక్స్ ఆఫీస్ కౌంటర్లు ఏర్పాటు చేయబడుతున్నాయి. బుకింగ్ ప్రారంభమైన క్షణం నుంచే ఫ్యాన్స్ ఎనర్జీ, ఫోటో సెటప్‌లు, పండోరా ప్రపంచాన్ని గుర్తుచేసే థీమ్‌లతో థియేటర్ ప్రాంగణాలు అద్భుతంగా మారబోతున్నాయి.

ఈ సినిమాపై ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, IMAX బెస్ట్ సీట్స్, బెస్ట్ ఎక్స్‌పీరియెన్స్ కేవలం ముందుగానే టికెట్లు బుక్ చేసుకునే వారికి మాత్రమే లభిస్తుందని చెబుతోంది. కాబట్టి, ప్రేక్షకులకు మంచి థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ కావాలంటే డిసెంబర్ 5న బుకింగ్స్ స్టార్ అవ్వగానే టికెట్లను వెంటనే బ్లాక్ చేసుకోవడం ముఖ్యం బిగిలు..

**డాల్బీ విజన్ అనుభవం – అదనపు ఆకర్షణ:**

అవతార్ విజువల్స్‌ను భారీ స్కేల్‌లో, అత్యంత స్పష్టంగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు ఈసారి ఒక పెద్ద అదనపు హైలైట్ ఉంది. మొదటిసారిగా ఈ ఫ్రాంచైజీ డాల్బీ విజన్ సినీ అనుభవంలో కూడా అందుబాటులోకి రాబోతుంది. స్పష్టమైన విజువల్స్, అద్భుతమైన కలర్ డెప్త్, ఇమర్సివ్ సౌండ్‌తో అవతార్ ప్రపంచాన్ని మరో స్థాయిలో ఫీల్ చేసే అవకాశం ఇది. డాల్బీ విజన్ టెక్నాలజీతో సినిమా చూసే ప్రేక్షకులు నిజంగా పండోరా ప్రపంచంలో ఉన్న అనుభూతిని పొందుతారు. ఇది కేవలం సినిమా చూడటం కాదు, దానిలో లీనమైపోవడం లాంటిది. జేమ్స్ కామెరన్ సృష్టించిన ఈ అద్భుతమైన గాథ "అవతార్: ఫైర్ అండ్ ఆష్" ను 20th సెంచరీ స్టూడియోస్ డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ సినిమా కేవలం ఇంగ్లీష్‌లోనే కాకుండా, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి రానుంది. ఇది భారతీయ ప్రేక్షకులకు తమ మాతృభాషలో ఈ విజువల్ వండర్‌ను ఆస్వాదించే అవకాశాన్ని కల్పిస్తుంది. డిసెంబర్ 5 నుంచి IMAX బుకింగ్స్ ఓపెన్ అవుతుండటంతో, అవతార్ ఫెస్ట్ అధికారికంగా స్టార్ట్ అయినట్టే. ఈ చిత్రం విజువల్ ఎఫెక్ట్స్‌లో, కథనంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పి, సినీ చరిత్రలో మరోసారి తనదైన ముద్ర వేస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అద్భుతమైన సినీ అనుభవాన్ని థియేటర్లలో, ముఖ్యంగా IMAX డాల్బీ విజన్ స్క్రీన్లలో చూడటానికి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com